ప్రజాశక్తి
శనివారం 12 ఆగస్టు 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ప్రశ్నార్థకంగా సాగర్ ఆయకట్టు

- జలాశయాల్లో పెరగని నిల్వలు
- ప్రకాశం బ్యారేజి నుంచి డెల్టాకు నీరు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

కష్ణా పరివాహక ప్రాంతంలో పులిచింతల, నాగార్జున సాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో పెరగడంలేదు. దీంతోఈ ఏడాది సాగర్ ఆయకట్టులో ఖరీఫ్ సేద్యం ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వం ఇంతవరకు ప్రత్యామ్నాయంపై దృష్టి సారించలేదు. గతేడాది ఆగస్టు 11వ తేదీ నాటికి శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయంలో ఉన్న నీటినిల్వలకు ప్రస్తుత పరిస్థితికి చాలా వ్యత్యాసం కన్పిస్తోంది. దీంతో ఈ ఏడాది నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వరి సాగుకు నీరిస్తారా? లేదా? అనేది అప్పుడే చెప్పలేమని జలవనరుల శాఖ అధికారులు అంటున్నారు. దీంతో మెట్ట పంటలు మాత్రమే సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాటికైనా నీరు అందుతుందా అనే సందేహం రైతుల్లో ఏర్పడింది. ప్రధానంగా రెండు లక్షల ఎకరాల్లో సాగు కావాల్సిన మిర్చిపంటకు కూడా ఇంకా స్పష్టత రావడం లేదు.

కృష్ణా డెల్టా ఆయకట్టు స్థిరీకరణ కోసం నిర్మించిన పులిచింతల జలాశయంలో గరిష్ట నిల్వ 45.77 టీఎంసీలు కాగా శుక్రవారం 31.46 టీఎంసీలు మాత్రమే ఉంది. గతేడాది ఇదేరోజుకు పులిచింతలలో 38.18 టీఎంసీలు నిల్వ ఉంది. పులిచింతల నుంచి 9 వేల క్యూసెక్కులను ప్రకాశం బ్యారేజికి విడుదల చేస్తున్నారు. పులిచింతలకు ఆగస్టు చివరి నాటికి వరద నీరు రావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. నాగార్జునసాగర్‌లో గరిష్ట నీటి నిల్వ 312 టీఎంసీలు కాగా ప్రస్తుతం 144.44 టీఎంసీలే ఉంది. గతేడాది ఇదేరోజుకు 304.99 టీఎంసీలుంది. శ్రీశైలంలో గరిష్ట నీటి నిల్వ 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 122.12 టీఎంసీలు ఉండగా గతేడాది ఇదేరోజుకు 213.4 టీఎంసీలున్నట్లు అధికారులు తెలిపారు.

ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల జలాశయాల నుంచి శ్రీశైలం జలాశయానికి ఆశించిన స్థాయిలో నీరు రావడంలేదు. ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల జలాశయాలు దాదాపుగా నిండాయని, వచ్చే పది రోజుల్లో ఆల్మట్టికి వరద ప్రవాహం బాగావస్తే శ్రీశైలానికి ఇన్‌ఫ్లో బాగా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం తూర్పు డెల్టాకు 7209 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 3949 క్యూసెక్కులు, గుంటూరు ఛానల్‌కు 44 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తం 11,202 క్యూసెక్కుల నీరు ప్రకాశం బ్యారేజినుంచి కాల్వలకు వినియోగిస్తున్నారు.

డెల్టాపరిధిలో వరిసాగుకు ప్రస్తుతానికి ప్రకాశం బ్యారేజి ద్వారా నీటి సరఫరాకు ఇబ్బంది లేకపోయినా నాగార్జునసాగర్‌లో మాత్రం సందిగ్ధత కొనసాగుతోంది. ప్రధానంగా సాగర్ ఆయకట్టులో మిర్చికి కనీసం రెండు నుంచి మూడు తడులు ఇవ్వాల్సి ఉంది. దీంతో రైతులు మిర్చిసాగుపై ఇంకా అయోమయంలోనే ఉన్నారు. వర్షాలు మందగించడంతోపాటు సాగర్ కాల్వల నుంచి సాగుకునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం వల్ల సందిగ్ధత కొనసాగుతోంది.

క్రోసూరులో లోకేష్‌కు ఘన స్వాగతం

బహిరంగ సభలో ఎమ్మెల్యేపై శంకరరావుపై లోకేష్ ధ్వజం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి/క్రోసూరు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలంలో కొనసాగింది. క్రోసూరు శివారు నుంచి ప్రారంభమైన యాత్రకు జనం తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ నేతత్వంలో విస్తృత ఏర్పాట్లు చేయగా పలువురు కళాకారులతో లోకేశ్‌కు స్వాగతం పలికారు. 101 కలశాలతో మహిళలు లోకేష్‌ను స్వాగతించారు. క్రోసూరు నాలుగు రోడ్ల సెంటర్‌లో లోకేష్‌ను భారీ గజమాలతో సత్కరించారించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అధ్యక్షులు క్రోసూరులో జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి కష్టాలు తీరుస్తుందని అన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులుపెట్టి క్యాడర్‌ను భయపెట్టాలని సిఎం జగన్ ప్రయత్నిస్తున్నారని, అన్ని గుర్తు పెట్టుకుని వారికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని అన్నారు. వైసిపి నుంచి తల్లి విజయమ్మను, చెల్లి షర్మిలను జగన్ బయటకు గెంటేశాడని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేపైనా లోకేష్ విమర్శలు గుప్పించారు. పెదకూరపాడును అభివృద్ధిలో నంబర్ 1 చేస్తారని నంబూరు శంకర్రావుని జనం గెలిపిస్తే ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాకు అడ్డాగా మార్చారని దుయ్యబట్టారు. ఇక్కడ జరుగుతున్న అవినీతి, అక్రమాల గురించి తెలుసుకున్న తరువాత నంబూరు శంకర్రావును శాండ్ శంకర్ అని

▶ 2లో

భారీగా రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసి విక్రయిస్తున్న వారిపై దాడులు చేసి పెద్ద ఎత్తున నిల్వలను విజిలెన్సు అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. బొల్లాపల్లి మండలం సరికొండవారిపాలెం చుట్టుపక్కల గ్రామాల నుండి లారీల్లో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారంతో దాడి 77 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ కిన్నెర దేవయ్యను ప్రశ్నించగా ఎమ్‌డియు ఆపరేటర్ బాపతు వెంకటేశ్వరరెడ్డి గుమ్మనంపాడు డీలర్ మరియదాస్ కలసి వీటిని దారిమళ్లించినట్లు నిర్ధారణకు వచ్చారు. కొంతసేపటికి మరో వాహనంలో తనిఖీ చేయగా 60 బస్తాల రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. డ్రైవర్ శివనాగరాజును ప్రశ్నించగా బొల్లాపల్లి మండలం వెల్లటూరుకు చెందిన ఆదినారాయణ తన వాహనంఃలో లోడ్ చేసినట్లు అంగీకరించారు. వెల్లటూరులోని కజ్జాయం రామారావు ఇంట్లో తనిఖీ చేసి 22.5 క్వింటాళ్ల బియ్యాన్ని గుర్తించారు. రామారావును విచారించగా చుట్టు పక్కల గ్రామాల్లోని కార్డుదారుల నుండి వీటిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. బెల్లంకొండ మండలం

నాగిరెడ్డిపాలెంలోని అంకమ్మరావు నుండి మరో 35 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో విజిలెన్సు తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, సిఐ ఎస్.శ్రీనివాసులురెడ్డి, సబ్ ఇనస్పెక్టర్ రామచంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మంగళగిరి మండలం పెదవడ్లపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద లారీలో అక్రమంగా తరలిస్తున్న 21 టన్నుల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. తెనాలి నుంచి తూర్పుగోదావరి జిల్లా జగన్నాథపురానికి వీటిని తరలిస్తున్నట్లు గుర్తించారు. 420 బస్తాల్లో తరలిస్తున్న బియ్యాన్ని సీజ్ చేసి వాహనాన్ని స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులు విచారణ చేస్తున్నారు.

తనఖా పెట్టిన రైతుల బంగారం మాయం

దొడ్లేరు సిజిజిబిలో అప్రైజర్ అవినీతి

ప్రజాశక్తి - క్రోసూరు

బ్యాంకులో తాము తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు కనిపించడం లేదని పల్నాడు జిల్లా క్రోసూరు మండలం దొడ్లేరులోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు (సిజిజిబి) ఎదుట ఖాతాదారులు, రైతులు శుక్రవారం ఆందోళనకు దిగారు. వ్యవసాయ అవసరాల కోసం 10 గ్రామాల రైతులు బంగారాన్ని తనఖా పెట్టి రుణాలు పొందారు. అయితే రుణాలను తిరిగి చెల్లించగా తమ ఆభరణాలు మాత్రం ఇవ్వటం లేదని వాపోతున్నారు. బ్యాంకులో అప్రైజర్‌గా పని చేసే నాగార్జునకు తాము ఇచ్చిన వస్తువుల

బ్యాంకు ఎదుట ఆందోళన చేస్తున్న ఖాతాదార్లు

కంటే తక్కువగా ఇస్తున్నారని, కొన్నింటిని మాయం చేశారని చెబుతున్నారు. మరోవైపు దీనిపై ఇప్పటికే బ్యాంకు ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టారు. తమ ఆభరణాలు కనిపించడం లేదని పలువురు ఖాతాదారులు గురువారం రాత్రి

▶ 2లో

విద్యుత్ వినియోగదార్లకు రూ.4.90 లక్షల జరిమానా

పలు గ్రామాల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - వినుకొండ

బొల్లాపల్లి మండలంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. మండలంలోని పేరూరుపాడు, కనుమల చెరువు, వెల్లటూరు, బండ్లమోటు, బొల్లాపల్లి గ్రామాల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సూర్యప్రకాష్, డిఇఇలు శ్రీనివాసరావు, రవికుమార్, కిరణ్‌బాబు ఆధ్వర్యంలో 114 మంది సిబ్బంది 32 బృందాలుగా 1325 సర్వీసులు తనిఖీ చేశారు. 145 మంది వినియోగదారులు

▶ 2లో

వర్సిటీలో ఎస్పీ బాలు పేరుతో విభాగం

- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పెర్ఫామింగ్, ఫైన్ ఆర్ట్స్ ప్రారంభం
- కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గానగాంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పెర్ఫామింగ్, ఫైన్ ఆర్ట్స్‌ను ప్రాంభించారు. ఈ సందర్భంగా వర్సిటీలోని బుద్ధిజం విభాగం వద్ద బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్‌పి బాలు నుండి నేటి విద్యార్థులు సంస్కారాన్ని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నడవడికను నేర్చుకోవాలని సూచించారు.

చదువు సంస్కారాన్ని నేర్పుతుందని ఎలా జీవించాలో తెలియజేస్తుందని, అందరూ చక్కగా చదువుకోవాలని అన్నారు. చదువు కేవలం డబ్బు సంపాదనకే కాక ఇలాంటి సంగీత, సాహిత్య, అభిలాషలతో కూడిన చదువు మనసును

▶ 2లో

జిజిహెచ్‌లో మందుల కొరత లేదు

సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

2 లో

భోజనం తయారీ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని స్థానిక మహాత్మా గాంధీ నరసరావుపేట పురపాలక సంఘం బాలుర ఉన్నత పాఠశాలలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంటశాల, భోజనశాలను, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులకు శుద్ధజలం అందించక పోవడం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో హెచ్ఎం, మున్సిపల్, సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మధ్యాహ్నం భోజనాన్ని అధికారులతో కలిసి తిని రుచి చూశారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సదుపాయాలపై ఉపాధ్యాయులను అడిగి వాటిని సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.

సోమవారం జగనన్నకు చెబుదాం రద్దు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : మంగళవారం నిర్వహించాల్సిన స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లలో నిమగ్నమైన నేపథ్యంలో సోమవారం నిర్వహించాల్సిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల నుండి ప్రకటనలను శుక్రవారం వేర్వేరుగా జారీ చేశారు.

క్రోసూరులో లోకేష్‌కు ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

పేరు పెట్టానని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ఇసుక రీచ్‌లన్నీ అన్ని ఎమ్మెల్యే కబ్జా చేశారని, ఈయన ఇసుక దాహానికి కృష్ణా నది ఇసుక గుంతల్లో పడి 22 మంది చనిపోయారని ఆరోపించారు. ప్రతినెలా రూ.20 కోట్లు జగన్‌కు ఇసుక వాటా పంపుతున్నారని, ఎమ్మెల్యే, ఆయన అనుచరులు సెంటు స్థలాల పేరుతో తక్కువ ధరకు రైతుల దగ్గర భూములు కొని ఎక్కువ ధరకు ప్రభుత్వానికి అమ్మేసారని విమర్శించారు. క్రోసూరు మండలం పెరికపాడులో సుమారు 400 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించి ప్లాట్లుగా అమ్ముకున్నారన్నారు. అమ్మ లాంటి అమరావతిని జగన్ చంపేస్తుంటే చప్పట్లు కొట్టిన దుర్మార్గుడు శంకరరావు అని దుయ్యబట్టారు. సభలో టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రులు కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్‌బాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటిపాదయాత్ర వివరాలు

ఉదయం : 8 గంటలకు గార్లపాడు శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం

8.45 గంటలకు గార్లపాడులో స్థానికులతో సమావేశం

10.45 గంటలకు లగడపాడులో స్థానికులతో సమావేశం

మధ్యాహ్నం 12.15 గంటలకు పెదకూరపాడులో ఎస్సీలతో ముఖాముఖి

1.15 గంటలకు పెదకూరపాడులో భోజన విరామం

సాయంత్రం 4 గంటలకు పెదకూరపాడు నుంచి పాదయాత్ర కొనసాగింపు

4.15 గంటలకు పెదకూరపాడు జంక్షన్‌లో రైతులతో సమావేశం

4.20 గంటలకు పెదకూరపాడు-గుంటూరు రోడ్డులో ముస్లిములతో భేటీ

5.05 గంటలకు లింగంగుంట్లలో స్థానికులతో మాటామంతి

5.50 గంటలకు పొడపాడులో వైసిపి బాధితులతో సమావేశం

6.35 గంటలకు పాదయాత్ర తాడికొండ అసెంబ్లీ నియోజకర్గంలోకి ప్రవేశం

రాత్రి 7.35 గంటలకు సిరిపురం శివారు విడిది కేంద్రంలో బస

ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకున్న వారికి రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి - తాడేపల్లి

అసైన్డ్ భూముల్లో పదేళ్లకుపైగా ఇళ్లేసుకుని నివాసం ఉంటున్న వారికి జీవో 55 ప్రకారం రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పిస్తామని గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్, ఎంటిఎంసి ప్రత్యేకాధికారి రాజకుమారి తెలిపారు. అసైండ్, ప్రభుత్వ భూముల్లో పక్కా ఇళ్లు నిర్మించుకొని నివాసముంటున్న వారి వివరాలపై కమిషనర్ శారదాదేవి, ఇతర అధికారులతో తాడేపల్లిలోని మున్సిపల్ కార్యాలయంలో జెసి శుక్రవారం సమీక్షించారు. అనంతరం జెసి మాట్లాడుతూ అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని ఉన్న వారికి సైతం గుర్తించి వారికి 100 గజాలలోపుంటే ఉచితంగా రిజిస్ట్రేషన్, 100 గజాలు దాటితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుసుం చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యం జీవో 60 ద్వారా కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ ప్రాంతాల్లో 1175 నివాసాలు గుర్తించారని, ఇంకా సర్వే జరుగుతోందని నివాసాల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. రైల్వే స్థలాల్లో నివాసముంటున్న వారిళ్లను తొలగించే ఆలోచన తమకైతే లేదన్నారు. రైల్వే శాఖ తొలగిస్తే వారికి పక్కా నివాసాలు

ఎవరి ఇళ్లనూ కూల్చం - శ్మశానాలకు స్థలాల పరిశీలన : జెసి

ఇచ్చే వరకు తొలగించవద్దని కోరుతామని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న వారిని ఖాళీ చేయించే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. 1980 నుండి 2000 సంవత్సరం వరకు 1175 మందికి డి పట్టాలు ఇచ్చామని, అవి కూడా రెగ్యులైజేషన్ చేస్తామని ప్రకటించారు. శ్మశాన వాటిక సమస్యలనూ పరిష్కరించే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలో 6 శ్మశానాలు, తాడేపల్లిలో 6 శ్మశానాలు ఉన్నాయని, ఈ రెండు ప్రాంతాల్లో మరో నాలుగెకరాల్లో శ్మశానాలు అవసరమని, వీటి కోసం ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్నామని చెప్పారు. నిడమర్రులోలో శ్మశానానికి 66 సెంట్లు కేటాయించగా అది కోర్టు పరిధిలో ఉందని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి, డిఇ. కృష్ణారెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో మందుల కొరత లేదు

సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో మందుల కొరత లేనప్పుడు జనరిక్ మందుల షాపుతో పనేమిటని షాపు నిర్వాహకులను సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన క్యాజువాల్టీని తనిఖీ చేసిన సందర్భంలో జనరిక్ షాపు నిర్వాహకులతో మాట్లాడారు. ఆస్పత్రికి ఖరీదైన మందులే సరఫరా అవుతున్నాయి, జిజిహెచ్‌కు నోడల్ ఆఫీసర్‌గా ఉన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు ఎప్పటికప్పుడు మందులను పంపుతున్నారని చెప్పారు. అలాంటప్పుడు జనరిక్ మందుల షాపు వల్ల ఉపయోగం ఉందా? అని ప్రశ్నించారు. పరిశీలనలో సివిల్ సర్జన్ ఆర్ఎంఒ డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ శ్రావణ్, నర్సింగ్ సూపరింటెండెంట్ సమీన బేగం, బయో మెడికల్ ఇంజినీర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

హిందీ భాష పరీక్షలో ఎపి మోడల్ స్కూల్ విద్యార్థుల అత్యున్నత ప్రతిభ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు హిందీ భాష పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ బి.రవినాయక్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ రాజభాష హిందీ ప్రచార సంస్థ పూణే గతేడాది సెప్టెంబర్‌లో నిర్వహించిన విభూషణ్ పరీక్షను పాఠశాల నుండి పరీక్ష రాసిన విద్యార్థులంతా ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారన్నారు. విద్యార్థులకు సంస్థ పంపిన బంగారు పతకాలు, విభూషణ్ పురస్కారాలు, ప్రమాణ పత్రాలను అందించి అభినందించారు. విద్యార్థులు హిందీలో రాణించడానికి కృషి చేసిన ఉపాధ్యాయిని సల్మాను బంగారు పతకం తోపాటు రాష్ట్ర భాషా భూషన్ పురస్కారం ప్రదానం చేసి సన్మానించారు.

తనఖా పెట్టిన రైతుల బంగారం మాయం

(మొదటి పేజీ తరువాయి)

9 గంటల వరకూ బ్యాంకు వద్దే నిరీక్షించగా శుక్రవారం ఉదయం బ్యాంకు సిబ్బందిని లోనికి పోకుండా అడ్డుకున్నారు. విషయం తెలిసిన ఎస్ఐ పాల్ రవీంద్ర అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. రోజుకు 50 మంది ఖాతాదారులకు ఆభరణాలను తిరిగిచ్చేలా ఒప్పించడంతో ఆందోళన ముగిసింది. అయితే బ్యాంకు రసీదుల్లో ఎన్ని ఆభరణాలను నమోదు చేశారో తెలియడం లేదని ఖాతాదారులు ఆందోళనకు గురవుతున్నారు. కొంతమంది ఆరు వస్తువులను తనఖా పెట్టగా వాటిల్లో నాలుగు వస్తువులనే ఖాతాదార్ల పేరుతో రికార్డుల్లో నమోదు చేశారని, మిగతా వస్తువులను మరో పేరు మీద అప్రైజర్ అవకతవకలకు పాల్పడ్డారని అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. సుమారు రూ.కోటిన్నర వరకు అవకతవకలు జరిగినట్లు తెలిసింది. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి ఖాతాదార్లకు న్యాయం చేస్తామని బ్యాంకు మేనేజర్ మధుబాబు తెలిపారు.

విద్యుత్ వినియోగదార్లకు రూ.4.90 లక్షల జరిమానా

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్‌ను అక్రమంగా వినియోగించుకున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశారు. మీటరు లేకుండానే విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 52 మందిని గుర్తించి, రూ.53 లక్షలు జరిమానా విధించారు. మీటరు ఉండి అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారని 23 మందినికి రూ.1.40 లక్షలు జరిమానా వేశారు. అనుమతించిన కేటగిరికి భిన్నంగా విద్యుత్‌ను వినియోగిస్తున్న ఒకరికి రూ.ఐదు లక్షల అపరాధరసు విధించారు. అనుమతించినప్పటి నుండి అధికంగా విద్యుత్ వినియోగిస్తున్నారని 62 మందినికి రూ.1.61 లక్షలు జరిమానా వేశారు. వినియోగం కంటే బిల్లు తక్కువ ఉన్న ఏడు సర్వీసును గుర్తించి రూ.50 వేలు జరిమానా విధించారు. మొత్తంగా రూ.4.90 లక్షలు అపరాధ రుసుం విధించినట్లు అధికారులు తెలిపారు. మీటర్లకు తప్పనిసరిగా సీలు ఉండేలా వినియోగదార్లు జాగ్రత్త పడాలని, సీలు ఊడిపోతే అధికారుల దృష్టికి తీసుకోవాలని అధికారులు సూచించారు. మీటరు సీలును తొలగించినా గాట్లు పెట్టినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుత తనిఖీల్లో అపరాధ రుసుం విధించబడిన వారు వాటిని చెల్లించకుంటే ఆస్తులనూ జప్తు చేస్తామన్నారు.

వర్సిటీలో ఎస్పీ బాలు పేరుతో విభాగం

(మొదటి పేజీ తరువాయి)

నింపుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐ-పిఆర్ కమిషనర్ విజయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషికి మానసిక సంతృప్తిని ఇచ్చేవి సంగీత, సాహిత్య, లలిత కళలని అన్నారు. వాటిని నేర్చుకునేలా వర్సిటీలో విభాగాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని అభినందించారు. అనంతరం నూతన విభాగం ఆవసరంపై వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడారు. కార్యక్రమానికి స్కూల్ సంచాలకులు, జర్నలిజం విభాగాధిపతి జి.అనిత అధ్యక్షత వహించగా రెక్టార్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటరమణ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి వెంకటరమణ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం స్థానిక ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కేక్‌ను కట్ చేశారు. టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్ర, పరిశీలకులు ఎస్.కనకాచారి, కార్పొరేటర్ వరప్రసాద్, నాయకులు కె.హనుమంతరావు, బి.మధు, వి.కృష్ణ తదితరులు దాసరి వెంకటరమణకు శుభాకాంక్షలు తెలిపారు.

డ్రోగో డ్రోన్స్‌తో వ్యవసాయ వర్సిటీ ఒప్పందం

ప్రజాశక్తి - తాడికొండ

వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం విషయంలో దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన ఫలితాలతో రైతులకు సంపూర్ణ అవగాహనను కల్పించిన నేపథ్యంలో వర్సిటీతో డ్రోన్ల ఉత్పత్తి సంస్థ డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్రంలో రైతులకు వ్యవసాయ డ్రోన్లను అందించడానికి వీలుగా ఈ ఒప్పందం కుదిరింది. భవిష్యత్తులో అతి తక్కువ ఖర్చుతో, అత్యంత సులభంగా ఉండే వ్యవసాయ డ్రోన్లు తయారీలో వర్సిటీ, డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు కలిసి పని చేయనున్నాయి. వ్యవసాయంలో కృత్రిమ మేధస్సుతో వివిధ సాంకేతిక అనువర్తనాల తయారీ, సాంకేతికత అభివృద్ధి ఒప్పందంలో ప్రధాన ఉద్దేశంగా అధికారులు తెలిపారు. డ్రోన్ వినియోగించి పంట నష్టాలు అంచనా వేయడం, ముందస్తు పంటల దిగుబడి అంచనా, వాటర్‌షెడ్ ప్లానింగ్‌కు కావాల్సిన అనువర్తనాలు తయారీకి పని చేస్తారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామారావు,పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్ ప్రశాంతి, డ్రోగో డ్రోన్ సంస్థ సిఇఒ బొంతు బాల యశ్వంత్ కృష్ణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా : రొంపిచర్ల మండలంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఎఇ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో గల 33 కెవి లైను, విద్యుత్ లైన్ల మరమ్మతులు నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామని తెలిపారు.

కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్న వైసిపి నాయకులు

- సిపిఎం నాయకులు హనుమంతరెడ్డి పై దాడి తగదు
- వీరప్పనేనినగర్ బాధితులు

ప్రజాశక్తి - వినుకొండ

హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ వైసిపి నాయకులు ప్రశ్నించిన సిపిఎం నాయకుడు హనుమంత్ రెడ్డి పై దాడి చేసి, ఫీల్డ్ అసిస్టెంట్ చేత అట్రాసిటీ ఫిర్యాదు చేయించి ,పోలీసులతో ఇబ్బంది పెట్టించడమే కాక పేదలను ఇళ్ల కట్టుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని వీరపనేని నగర్ బాధితులు ఆవేదన వ్యకం చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో వీరపనేని నగర్ బాధ్యతలు శుక్రవారం ఇండ్ల స్థలాల వద్దకు వెళ్లి తమ స్థలాల్లో తాము ఇళ్ల కట్టుకోనివ్వాలంటూ నినాదాలు చేస్తూ ..అధికారులను కోరారు. వైసిపి నాయకుల దాడులు, అక్రమ కేసుల నుండి తమకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొని కోర్టు ఆదేశాలను కొనసాగించాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ వినుకొండ మండలంలోని విఠమ్‌రాజుపల్లి సర్వేనెంబర్ 180/1లో ఎకరాల్లో 253 మందికి 1984లో ఒక్కొక్క లబ్ధిదారునికి మూడు సెంట్ల నివేశన స్థలాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని, అప్పటి నుండి వారు అక్కడ నివాసముంటుండగా జూన్ 2020న గ్రామానికి చెందిన వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్ కె.అనిల్ పొక్లెయిన్లతో ఇళ్లను కూల్చి వేశారని చెప్పారు. అప్పటినుండి వీరపనేని నగర్ బాధితులు స్థలం కోసం పోరాట కమిటీగా ఏర్పడి సిపిఎంఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నారని, ఇందులో భాగంగా మూడు రోజులు గ్రామంలో దీక్షలు, నిరసన కార్యక్రమాలు, తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయ వద్ద ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నివేశనా గృహాలను కూల్చివేసిన ఫీల్డ్ అసిస్టెంట్ సునీల్ పై చర్యలు తీసుకొని, సామాన్లను తిరిగి ఇప్పించాలని ఎంపీడీవో ,ఏపీవో, పంచాయతీ సెక్రెటరీ లను కోరి ఆందోళన కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. 2021లో 12 మంది పట్టాలు ఉన్నవారు హైకోర్టులో కేసు వేసి గెలుచుకోగా, స్థలాలు కొనుక్కున్న బాధితులు 11 మంది కోర్టులో కేసు వేసి.. తహశీల్దార్‌కు తెలియపరిచారన్నారు. పేదలకు సంబంధించిన ఇళ్ల స్థలాలు వారికే ఇవ్వాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పెద్దిరెడ్డి రామిరెడ్డి, పగడాల వెంకటరామిరెడ్డి, బసవయ్య, నాగరాజు, రోశయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సునీల్ అడ్డంకులు కలిగిస్తూనే ఉన్నారని తెలిపారు. దీనిపై గత నెల 29వ తేదీన తాను ప్రశ్నించగా ఫీల్డ్ అసిస్టెంట్ తో వైసిపి నాయకులు తనపై దాడి చేయించడమే కాకుండా, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదు చేయించారని అన్నారు. విఠంరాజు పల్లి వైసిపి నాయకులు చేస్తున్న దాడులు, అన్యాయాలు అకృత్యాలను ప్రజల గమనించాలని, అట్రాసిటీ కేసు పెట్టించడంపై దళిత సంఘాలు ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో బాధితులు సంద్రపాటి చిన్న జకరయ్య, కంచర్ల నాగేశ్వరరావు,సునీత, ఇమ్మానుయేలు, పోరువ వామిళ్ల అంజమ్మ, పల్లె పుల్లయ్య, కాలింగ మణెమ్మ, పెద్ద జకరయ్య, అచ్యుత భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా

సా తె ం ల వా ం ం నుదురుపడు రైల్వే స్టేషన్ మధ్య గుర్తుతెలియని మృత దేహం లభ్యమైనట్లు నరసరావుపేట రైల్వే ఎస్.ఐ టి.సుబ్బారావు తెలి పారు. రైలు నుంచి జారిపడి మృతి చెంది ఉండవచ్చని అనుమానం వ్యకం చేశారు. బ్లూ రంగు టీ షర్ట్ ధరించి ఉన్న మృతుడి వయసు 45 ఏళ్లు ఉం టాయని చెప్పారు.మృతదేహాన్ని నరసరావుపేట శవాగా రానికి తరలించామని, మృతదేహాన్ని గుర్తు పట్టిన వారు నరసరావుపేట రైల్వే పోలీస్ స్టేషన్‌లో లేదా 994852 5386 ఫోన్ నంబరులో సంప్రదించాల్సిందిగా కోరారు.

హుండీలో నగదు చోరీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని నులకపేట భారత్ పెట్రోలియం ఎదురుగా గల శ్రీ మోక్ష గణపతి ఆలయంలో (అంబేద్కర్ నగర్) గురువారం రాత్రి దొంగలు హుండీ పగలగొట్టారు. అందులో ఉన్న నగదును ఎత్తుకెళ్లారు. ఈ ప్రాంతంలో పోలీసు గస్తీ పెంచి దొంగతనాలు జరగకుండా అరికట్టాలని ఆలయ ప్రెసిడెంట్ దుగ్గిరాల వెంకటేశ్వరావు ఓ ప్రకటనలో తెలిపారు.

రేషన్‌బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో విజిలెన్స్ అధికారులు, సివిల్ సప్ లైస్ డిప్యూటీ తహశీల్దార్ కలిసి పిడిఎస్ రైస్ 70 బ్యాగ్స్ (50 కేజీలు) పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులు ఈ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారంతో వారిని పట్టుకున్నట్లు చెప్పారు.సెనగల శివారెడ్డి, కొజ్జా అంకమ్మరావుపై కేసు నమోదు చేసినట్లు బెల్లంకొండ ఎస్సై కె.అమీర్ తెలిపారు.

పొన్నెకల్లు సొసైటీ అధ్యక్షులుగా కోట శ్రీనివాసరావు

ప్రజాశక్తి - తాడికొండ

పొన్నెకల్లు సొసైటీ అధ్యక్షులుగా నిడుముక్కల గ్రామానికి చెందిన కోట శ్రీనివాసరావు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు నియోజకవర్గం సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్ నియామక పత్రాన్ని శ్రీనివాసరావుకు అందజేశారు ఆయనతోపాటు సొసైటీ ఉపాధ్యక్షులు దామనబోయిన శ్రీనివాసరావు బి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు వరిస్తాయని రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరి ష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు రత్న కుమారి, యేసురత్నం, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, వైసిపి నాయకులు టి శివ నాగ రాజు, బి.వెంకటేశ్వరరెడ్డి, ఎ.అక్కయ్య, బి.వెంకటస్వామి, ధర్మరాజు పద్మరాజు టి. శివన్నారాయణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - వినుకొండ

గుంటూరు - కర్నూలు జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వినుకొండ మండలం చీకటిగలపాలెం సమీపంలో భ్రమరా వెంచర్ దగ్గరలో కారు,ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో శ్రీకాకుళానికి చెందిన మోటార్ సైకిల్ లిస్ట్ శ్రీనివాసచారి (45) మృతి చెందాడు. వినుకొండలో పని ముగించుకొని చీకటిగల పాలెం గ్రామానికి వస్తూ రోడ్డు దాటుతుండగా మార్కాపురం వైపు నుండి వినుకొండకు వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీనివాసాచారి అక్కడికక్కడే చనిపోయాడు. అకస్మాత్తుగా కారు ఆగడంతో దాని వెనుక వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి కారును ఢీ కొట్టడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు వినుకొండ మండలం నాగులవరం గ్రామానికి చెందిన జక్రయ్య, నూజెండ్ల మండలం లక్ష్మీపురం గ్రామ నివాసి సీతా రామాంజనేయులు. 108 సాయంతో వినుకొండ ప్రభుత్వ వైద్యాలకి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వైద్యశాల కు తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీనివాసాచారి మృత దేహాన్ని ప్రభుత్వ వైద్యశాల లోని మార్చురీ లో ఉంచినట్లు పట్టణ సిఐ సాంబశివరావు తెలిపారు.

పిచ్చయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి

సిపిఐ సీనియర్ నాయకులు చిన్ని పిచ్చయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం ద్వారకా నగర్‌లోని చిన్ని పిచ్చయ్య విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, జె.జాన్ బాబు,కె.కాసియా, ఎ.ప్రభాకర్ పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 23,882
మిర్చి ఎగుమతి	: 26,410
మిర్చి నిల్వ	: 9,634

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,500 - 23,500
నెం.5	16,000 - 22,500
273	17,500 - 22,000
341	12,000 - 21,700
4884	18,000 - 21,000
సూపర్10	15,000 - 22,800
నాన్ ఎసి	
తేజ	9,000 - 24,500
బడిగి	12,000 - 25,000
దేవనూరు డీలక్స్	14,200 - 23,000
తాలుకాయలు	5,000 -14,500
ఎసి	
334	12,000 - 22,000
నెం.5	19,000 - 19,000
341	20,700 - 23,000
4884	17,000 - 21,000
తేజ	16,500 - 24,800
బడిగి	17,000 - 26,000
దేవనూరు డీలక్స్	19,000 - 20,500
తాలుకాయలు	7,200 -13,000

బహిరంగ ప్రకటన

పల్నాడు జిల్లా, నరసరావుపేట టౌన్ కాపురస్తులైన బాపనపల్లి శంకర రావు గారి కుమారుడు సునీత్‌కుమార్ సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా...

నరసరావుపేట కాపురస్తులైన జమ్ముల బాలకోటేశ్వరరావు గారి కుమారుడు నరశింహారావు మరియు రంగిశెట్టి సూర్యనారాయణ గారి కుమారుడు రామకృష్ణ వారి తాలూకు డోర్.నెం.1-21-4/1 సత్తెనపల్లి రోడ్‌లోని 84.44 చ.గజాల ఆస్థి 24-07-2023 తేదీన బాపనపల్లి శంకరరావు గారి కుమారుడు సునీత్‌కుమార్‌కు ఆస్థి అమ్మకం నిమిత్తం విక్రయ అగ్రిమెంట్ వ్రాసియున్నారు. సదరు ఆస్థికి సంబంధించిన లోవైనపు శ్రీపతి మస్తానయ్య మరియు వారి భార్యయైన ఎల్లమ్మ మరణ ధృవీకరణ పత్రము మరియు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ (కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రము) లేవని తెలిపియున్నారు. సదరు బాపనపల్లి సునీత్‌కుమార్ వారి వద్ద ఋణసదుపాయం కొరకు దరఖాస్తు దాఖలు చేసుకున్నంతలో సదరు పై తెలిపిన ఎల్లమ్మ మరియు మస్తానయ్య మరణ ధృవీకరణ మరియు ఫ్యామిలీమెంబర్ సర్టిఫికేట్(కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రము) విషయము గూర్చి ఎవరికైన అభ్యంతరం ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపల తెలియపరచగలరు.

ఇట్లు
మట్టుపల్లి వెంకసుబ్బారావు,
అడ్వకేట్,
గంటూరు.
0863-22405491.

నోటీసు
మహారాజశ్రీ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు,
సత్తెనపల్లి.
ఓ.యస్.నెం. 501/2022

బిట్వీన్ :
1. బ్యాంక్ ఆఫ్ బరోడా, సత్తెనపల్లి బ్రాంచి రి.బై ఇట్స్ చీఫ్ మేనేజర్ .... వాది
మరియు
1. మునగాల సమతా మరియు ఇతరులు ..ప్రతివాదులు

టు :
డి1 : మునగాల సమతా, తండ్రి రమేష్, డోర్ నెం.2-1-45, 2వ వార్డు, రైల్వేస్టేషన్ దగ్గర, సత్తెనపల్లి పట్టణం మరియు మండలం, పల్నాడుజిల్లా.
డి2 : మునగాల రమేష్, డోర్ నెం.2-1-45, 2వ వార్డు, రైల్వేస్టేషన్ దగ్గర, సత్తెనపల్లి మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో 1 మరియు 2 ప్రతివాదులైన మీకు అనేకమార్లు సమన్లు పంపినను, తీసుకోనందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చమని కోరినందున ఈ ప్రకటన ద్వారా తెలియపర్చటమైనది. పై దావాలో మీ హాజరు కొరకు తేది: 11-9-2023కి వాయిదా వున్నంది, ఆ రోజు ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి యెదుట వ్యక్తిగతంగా గాని లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు దావా తీర్మానించెదరు.

శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి
వాయిదాతేది : ది.11-9-2023

సత్తెనపల్లి
తేది:9-8-2023

ఇట్లు
అనుమోలు జయరామ్
వాది తరపు న్యాయవాది, సత్తెనపల్లి.
సెల్ : 9440431162

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం. 41/2021 ఓ.యస్.నెం. 23/2021

బిట్వీన్ :
శ్రీ పసుపులేటి రామాంజనేయులు .... వాది
వర్సెస్
1.శ్రీ రామిశెట్టి వెంకటలక్ష్మి
2. శ్రీ రామిశెట్టి అలియాస్ బొమ్మిశెట్టి తేజశ్విని
3. శ్రీ రామిశెట్టి నాగలక్ష్మి ... ప్రతివాదులు
1. శ్రీ రామిశెట్టి వెంకటలక్ష్మి భర్త బొల్లయ్య, హిందూ, వయస్సు 44 సం॥లు, గృహిణి,
2. రామిశెట్టి అలియాస్ బొమ్మిశెట్టి తేజశ్విని, భర్త సాయికుమార్, హిందూ, వయస్సు 28 సం॥లు, డాక్టర్
3. శ్రీ రామిశెట్టి నాగలక్ష్మి తండ్రి బొల్లయ్య, హిందూ, వయస్సు 20 సం॥లు, విద్యార్థినీ,
నెం.1, 3 ర్లు డోర్ నెం. 13-1-1/ఏ, ఫ్లాట్ నెం.2, 502, శ్రీనివాస టవర్స్, నరసరావుపేట, పల్నాడుజిల్లా.
నెం.2 డోర్ నెం.20-3-82, జిల్లా బజారు, నరసరావుపేట, కొత్త పల్నాడుజిల్లా.

ఈ దావాలోని పై తెలిపిన ఐ.ఏ. నెం. 41/2021 ఓ.యస్.నెం. 23/2021 నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీరు పై కోర్టు నుండి అనేకమార్లు నోటీసులు / సమన్లు పంపిననూ మీరు ముట్టక / మీరు తీసుకోక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు దావాలో నోటీసు / సమన్లు నిమిత్తం సదరు శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. కావున మీరు పై దావా వాయిదారోజు అనగా ది. 16-8-2023న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ తరపున లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షములో దావా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది: 16-8-2023
స్థలం : చిలకలూరిపేట
తేది:11-8-2023

ఇట్లు
తెలికేపల్లి హేమంత రామకుమార్,
అడ్వకేట్, చిలకలూరిపేట.
సెల్ : 9866154524

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం. 449/2020 ఓ.యస్.నెం. 102/2020

బిట్వీన్ :
శ్రీ పసుపులేటి రామాంజనేయులు .... వాది
వర్సెస్
1.శ్రీ రామిశెట్టి వెంకటలక్ష్మి
2. శ్రీ రామిశెట్టి అలియాస్ బొమ్మిశెట్టి తేజశ్విని
3. శ్రీ రామిశెట్టి నాగలక్ష్మి ... ప్రతివాదులు
1. శ్రీ రామిశెట్టి వెంకటలక్ష్మి భర్త బొల్లయ్య, హిందూ, వయస్సు 44 సం॥లు, గృహిణి,
2. రామిశెట్టి అలియాస్ బొమ్మిశెట్టి తేజశ్విని, భర్త సాయికుమార్, హిందూ, వయస్సు 28 సం॥లు, డాక్టర్
3. శ్రీ రామిశెట్టి నాగలక్ష్మి తండ్రి బొల్లయ్య, హిందూ, వయస్సు 20 సం॥లు, విద్యార్థినీ,
నెం.1, 3 ర్లు డోర్ నెం. 13-1-1/ఏ, ఫ్లాట్ నెం.2, 502, శ్రీనివాస టవర్స్, నరసరావుపేట, పల్నాడుజిల్లా.
నెం.2 డోర్ నెం.20-3-82, జిల్లా బజారు, నరసరావుపేట, కొత్త పల్నాడుజిల్లా.

ఈ దావాలోని పై తెలిపిన **ఐ.ఏ. నెం.** 449/2020 ఓ.యస్.నెం. 102/2020 నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీరు పై కోర్టు నుండి అనేకమార్లు నోటీసులు / సమన్లు పంపిననూ మీరు ముట్టక / మీరు తీసుకోక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు దావాలో నోటీసు / సమన్లు నిమిత్తం సదరు శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. కావున మీరు పై దావా వాయిదారోజు అనగా ది. 16-8-2023న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ తరపున లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షములో దావా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది: 16-8-2023
స్థలం : చిలకలూరిపేట
తేది:11-8-2023

ఇట్లు
తెలికేపల్లి హేమంత రామకుమార్,
అడ్వకేట్, చిలకలూరిపేట.
సెల్ : 9866154524

ప్రజలకు గుదిబండగా బిజెపి పాలన

- విద్వేష రాజకీయాలు, ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు పోపూరి రామారావు స్ఫూర్తితో ఉద్యమాలు
- స్మారక ఉపన్యాసంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి - విగ్రహానికి పూలమాలలేసి నివాళి

సత్తెనపల్లిలో మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు పిన్నమనేని పాములయ్య

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - యడ్లపాడు

ఆశయం కోసం జీవితాంతం అంకిత భావంతో పోపూరి రామారావు పాటుపడ్డారని, పేదల అభ్యున్నతి, సమసమాజ స్థాపన కోసం కృషి చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. రామారావు అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే నివాళి అని అన్నారు. పోపూరి రామారావు 4వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం 'దేశ సంపద దోపిడి - ప్రజలపై భారాలు - కార్పొరేట్లకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు' అంశంపై స్మారకోపన్యాసం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సిపిఎం మండల కన్వీనర్ టి.కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతోందని, గత కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఆర్థిక సంస్కరణలను మరింత వేగంగా అమలు చేస్తోందని విమర్శించారు. ఈ క్రమంలోనే రైతు కేంద్రంగా ఉన్న వ్యవసాయాన్ని దివాళా తీయిస్తోందని, వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి వీలుగా మూడు వ్యవసాయ చట్టాలను తెచ్చిందని తెలిపారు. అయితే రైతులు ఆ చట్టాలను పోరాటం ద్వారా తిప్పికొట్టారని గుర్తు చేశారు. జీఎస్టీని తెచ్చి అన్ని నిత్యావసరాలపైనా పనులేస్తూ ధరలను పెంచారని, ప్రజలకు అందుబాటులో లేని విధంగా ధరలున్నాయని, ఇదే క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ల అప్పగించడంతోపాటు వారి ఆదాయాలు పెంచేలా విధానాలను అమలు చేశారని వివరించారు. 2014 నాటికి ప్రపంచ కుబేరుల్లో 695వ స్థానంలో ఉన్న అదానీ 2023లో రెండోస్థానానికి ఎగబాగడం ఇందుకు నిదర్శనమన్నారు. మరోవైపు ప్రజల ఆర్థిక అభివృద్ధి దిగజారిందని, ఆకలి సూచిలోనూ దేశం స్థానం దిగువకు పడిపోయిందని తెలిపారు. ఈ అంశాపై ప్రజల దృష్టి పడకుండా మత విద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోదని, తద్వారా రాజకీయ లబ్ధి పొందడానికి కుట్రలు చేస్తూ ప్రజలకు గుదిబండగా మారిందని దుయ్యబట్టారు. మణిపూర్ ఘటనపై పార్లమెంటులో ప్రధాని మోడీ మాటల్లో నిజాయితీ లేదని అన్నారు. ప్రజల్లో ఐక్యతను దెబ్బతీస్తూ మత, జాతి విద్వేషాలను రెచ్చగొట్టే శక్తులను ఎదుర్కోవడమే అమరవీరులుకు మనమిచ్చే నివాళి అని అన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ పోపూరి రామారావు నడిచిన బాట ఆదర్శవంతమైందని, సయపాలన, క్రమశిక్షణకు ఆయన నిదర్శనమని చెప్పారు. ప్రజల కష్టాలకు ప్రభుత్వాల విధానాలే కారణమని, పార్లమెంటులో అబద్ధాలు చెప్పే ప్రధాని తొలిసారిగా చూస్తున్నామని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశం అన్ని రంగాల్లో దిగజారిందని, విద్వేష రాజకీయాలను ఎదుర్కోవడానిక ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు ఎన్.కాళిదాసు మాట్లాడుతూ ఎమర్జెన్సీ తర్వాత సిపిఎం పునర్నిర్మాణంలో పోపూరి రామారావు కృషి ఎనలేనిదన్నారు. నైతికత, నిబద్ధతతో ఆయన రాజకీయం నడిపారని, అన్ని తరగతుల పేదల జీవితాల మెరుగు కోసం పోరాడారని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్ సృజన, సిపిఎం సీనియర్ నాయకులు పి.సుబ్బారావు పాల్గొన్నారు.

రామారావు విగ్రహానికి పూలమాలలు

పోపూరి రామారావు విగ్రహానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, గుంటూరు బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ పూలమాలలేసి నివాళులర్పించారు. పి.గంగయ్యచౌదరి, ఎన్.తులశయ్య, టి.ప్రతాపరెడ్డి, పి.వెంకటేశ్వర్లు, బి.శంకరరావు, సుందరయ్య స్మారక నాటకోత్సవ కమిటీ కార్యదర్శి ఎం.రామారావు. ఎం.పద్మారావు, జె.శంకరరావు, జి.హరిబాబు, ఎన్.జయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి : పోపూరి రామారావును స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని సిపిఎం సీని యర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అన్నారు. స్థానిక పుతుంబాక భవన్‌లో జడ రాజకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో పాములయ్య మాట్లాడుతూ రామారావు చిన్నతనం నుండి కమ్యూనిస్టు ఉద్యమంలో అంకితభా వంతో పని చేశారని, అనేక పోరాటాల ద్వారా తన జీవితాన్ని జనం కోసం అంకితం చేశారని చెప్పారు. సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు జి.బాలకృష్ణ మాట్లాడుతూ యడ్లపాడు సర్పంచిగా రామారావు పనిచేసి ఆదర్శవంతంగా గ్రామాన్ని తీర్చిదిద్దారని, పార్టీ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. తొలుత రామారావు చిత్రప టానికి పూలమాలలేశారు. కె.శివదుర్గారావు, పి.సూర్యప్ర కాశరావు, ఎ.వీరబ్రహ్మం, వై.వెంకటరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ముప్పాళ్ల : మండలంలోని మాదలలో సిపిఎం కార్యాలయంలో రామారావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. జిల్లా నాయకులు జి.బాలకృష్ణ మాట్లాడారు. జి.జాలయ్య, కె.నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, టి.బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గతేడాదికంటే ఘనంగా నిర్వహిద్దాం

స్వాతంత్ర్యదినోత్సవాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

స్వాతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పందన హాలులో శుక్రవారం సమీక్షించిన కలెక్టర్... ఏర్పాట్లకు సంబంధించి పనులను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. వేడుకలను గతేడాదికంటే అత్యంత వైభవంగా నిర్వహించాలని చెప్పారు. ప్రొటోకాల్ విధానం, జాతీయ జెండా ఆవిష్కరణ, పోలీసు కవాతు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రసంగం, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు సత్కారం, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు, ప్రభుత్వ స్టాల్స్ సందర్శన తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జెసి శ్యామ్ ప్రసాద్, డిఆర్‌ఒ వినాయకం పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా వేడుకలకు సంబంధించి నరసరావుపేటలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియాన్ని జెసి పరిశీలించారు. సభా వేదిక, వాకింగ్ ట్రాక్, స్టాల్స్ ఏర్పాటు, విఐపి లాంజ్, ప్రజల వీక్షణ వేదిక, శకటాల ప్రదర్శన, పార్కింగ్, బాకేడ్ల నిర్మాణం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఆర్‌డిఒ శేషిరెడ్డి, అర్ అండ్ బి అధికారి రాజానాయక్, తహశీల్దార్ రమణా నాయక్ పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండలంలోని జరిగే లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కోరారు. గారపాడు, లగడపాడు, పెదకూరపాడు, లింగంగుంట్ల, పొడపాడు వరకు శనివారం జరిగే పాదయాత్రలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పెదకూరపాడులో లోకేష్‌తో మాట-మంతి కార్యక్రమం ఉంటుందని, సమస్యలపై లోకేష్‌కు రాతపూర్వకంగా విన్నవించొచ్చని అన్నారు.

నాసిరకం నారు అంటగడితే చర్యలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నర్సరీ నిర్వాహకులు నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేసి నారును పెంచి రైతులకు ఇవ్వాలని, నాసిరకం మొక్కలు అంటగడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఉద్యాన అధికారి ఎన్.సురేష్ హెచ్చరించారు. వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు, మండాది గ్రామాల్లోని షేడ్ నెట్ నర్సరీలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. నర్సరీ చుట్టూ ఇన్సెక్ట్ ప్రూఫ్ నెట్ ఏర్పాటు చేయడంతోపాటు దానికి రంధ్రాలు లేకుండా చూసుకోవాలన్నారు. డబల్ డోర్ కచ్చితంగా కలిగి ఉండాలని, ఏడు రకాల రిజిస్టర్లలో పూర్తి వివరాలు నమోదు చేయాలని చెప్పారు. నర్సరీలో యజమానులు పెంచేనారుకు, రైతులు తెచ్చిన విత్తనంతో పెంచే నారుకు రసీదు పుస్తకాలు విడి విడిగా ఉండాలన్నారు. లైసెన్స్ లేని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విహెచ్ఎ భాను పాల్గొన్నారు.

బాధ్యతున్నవారు ర్యాగింగ్ చేయరు

అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె.మధుస్వామి

మాట్లాడుతున్న జడ్జి మధుస్వామి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

చదువు, భవిష్యత్ పట్ల విద్యార్థులు బాధ్యతగా మెలగాలని, అప్పుడే విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడి ర్యాగింగ్ అనే ఆలోచన రాదని నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కె.మధుస్వామి అన్నారు. ర్యాగింగ్, సున్నితమైన వ్యవహార శైలి, స్నేహ పూర్వ సంబంధాల మెరుగు పరచడం తదితర అంశాలపై జెఎన్‌టియు నరసరావుపేట కళాశాలలో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ యూనిట్, నరసరావుపేట మండల లీగల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ జడ్జి కె.మధు స్వామి మాట్లాడుతూ చదువుపై శ్రద్ధ లేని విద్యార్థులే ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారనేది గత పరిస్థితులు ద్వారా అర్థమవుతోందన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అధ్యాపకులు, తల్లిదండ్రులు మార్గనిర్దేశం చేయాలని, తద్వారా సమాజంలో మార్పులు తేవొచ్చని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.శోభన్‌బాబు మాట్లడుతూ తమ కాలేజీలో 2016 నుండి ర్యాగింగ్ కేసు నమోదు కాలేదన్నారు. ఇక్కడ విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో ఉంటారన్నారు. కార్యక్రమమంలో మానసిక వ్యక్తిత్వ వికాస వైద్య నిపుణులు డాక్టర్ సతీష్, సామాజిక కార్యకర్త బి.డేవిడ్, కె.ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గోపాలకృష్ణ, సీనియర్ న్యాయవాది కె.విజయ కుమార్, సీనియర్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.పి.రాజు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర జయప్రదం : యరపతినేని

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురజాల నియోజకవర్గంలో భారీ స్థాయిలో విజయవంతం అవ్వడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కర్నీ అభినందిస్తున్నామని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్ల చరిత్రలో కనివిని ఎరుగని విధంగా లోకేష్ పాదయాత్ర జరిగిందన్నారు. ఇందుకు కీలకపాత్ర పోషించిన పిడుగురాళ్ల మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులను, కార్యకర్తలను పేరుపేరునా అభినందిస్తున్నామన్నారు. అందరూ ఐకమత్యంతో పని చేస్తే సాధించలేనిదంటూ ఏమీ లేదని, పార్టీ కోసం ఐకమత్యంగా పని చేయ్యాలని కోరారు. నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి 2024 ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుగా ఓడించాలన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని, కొంతకాలం ఓపిక పడితే తర్వాత మన ప్రభుత్వం వస్తుందని, అప్పుడు వాళ్ల సంగతి చూద్దామని చెప్పారు. అనంతరం పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువులో మైనింగ్ గుంతల్లో పడి చనిపోయిన చిన్నారులు పులి సంతోష్ కుమార్, తెంపల్లి మహేష్, షేక్ నాగూర్ హుస్సేన్ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున రూ.1.50 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు.

సాయం అందిస్తున్న శ్రీనివాసరావు

నీటి సమస్యను పరిష్కరించాలని ఆందోళన

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడులో వాడుక నీరు దుర్వాసన వస్తున్నాయని, వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. శుక్రవారం పెదనందిపాడు లోని లావు వారి చెరువు కట్ట వద్ద మహిళలు వాటర్ బాటిల్ లలో చెరువు నీటిని తీసుకొచ్చి అందరికీ చూపిస్తూ ఆందోళన చేపట్టారు. కలుషితమైన నీరు వాడటం వల్ల చర్మవ్యాధులు, అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో దాతల సహకారంతో నిర్మించిన నాంది వాటర్ ప్లాంట్‌ను, పంచాయతీ సమీపంలో గల మంచి నీళ్ల కొళాయిల ద్వారా వచ్చే నీటిని రిక్షాల ద్వారా, ట్యాంకర్ల ద్వారా అమ్ముకుంటున్నారని వాటిని పంచాయతీలో జమ చేయకుండా ప్రైవేటు వ్యక్తులు తీసుకుంటున్నారని ఆరోపించారు. వీటిపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు స్పందనలో పిటిషన్ ఇచ్చామని వాటిపై ఇంతవరకు విచారణ చేపట్టలే దన్నారు. కార్యక్రమంలో వెలినేని సునీత, లావు చౌడేశ్వరి, వెలినేని శివయ్య, ధూళిపాళ్ల మోహన్ రావు, నూతి శ్రీను, లావు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి విధానాలపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా శుక్రవారం ఎంటిఎంసీ పరిధిలోని కొలనుకొండ జాతీయ రహదారి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో క్విట్ కార్పోరేట్, సేవ్ ఇండియా, సేవ్ అగ్రికల్చర్ నినాదంతో సిపిఎం పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివ శంకరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వన కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పాలు అయ్యారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కారు చౌకగా, కార్పొరేట్ కంపెనీలకు అమ్మేందుకు బిజెపి ప్రభుత్వం పూనుకుందన్నారు. భారతదేశ వెలిగిపోతుంది అంటూనే, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేసేందుకు ఏకపక్షంగా మూడు నల్ల చట్టాలను బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చింది అన్నారు. వ్యవసాయ రంగాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ఒకే దేశం ఒకే మార్కెట్ పేరుతో రైతులను నట్టేట ముంచేందుకు నరేంద్ర మోడీ పూనుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అదేవిధంగా 1942 ఆగస్టు 9వ తేదీన ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగిందని ఆయన అన్నారు. దేశాన్ని కాపాడుకునేందుకు, వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు సేవ్ ఇండియా, సేవ్ అగ్రికల్చర్ నినాదంతో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగాఆయా రైతు, కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు చేస్తున్నాయని ఆయన అన్నారు. నిరసన కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, సిపిఎం కొలనుకొండ గ్రామ శాఖ కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ, గద్దె శ్రీనివాసరావుపాల్గొన్నారు.

ట్రూ ఆఫ్, ఇతర ఛార్జీలను రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

విద్యుత్ బిల్లులో వసూలు చేస్తున్న ట్రూ ఆఫ్ చార్జీలు, ఇతర చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్నంలోని 5,11 సచివాలయాల కార్యాలయంలో సచివాలయ అడ్మిన్‌లకు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కరెంటు చార్జీలపై ఇతర చార్జీలు వేసి రెట్టింపు బిల్లులు ఇస్తున్నారని విన్నవించారు. దీనివల్ల పేద విద్యుత్ వినియోగదారులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇతర చార్జీలను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకష్ణ, స్థానిక నాయకులు డి రామారావు, ఎస్ నరసింహారావు, టి హేమ సుందర్ రావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై రోజువారీ నివేదికలు

ఇంజినీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు :అభివద్ధి పనుల పురోగతిపై రోజువారీ నివేదిక ఇవ్వాలని, పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత గడువు మేరకు పూర్తి అయ్యేలా చూడాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో టెండర్ పొందిన పనులు ప్రారంభించి, నిర్దేశిత గడువు మేరకు జరిగేలా ఏఈలు చూడాలని, పనుల్లో జాప్యం ఉండకూడదని, నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ లేదని స్పష్టం చేశారు. ఎక్కడైనా నాణ్యతా లోపాలు గుర్తిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గడప గడపకు మన ప్రభుత్వం పనులు వేగంగా చేయాలని, పనులు పూర్తి అయిన వాటికి బిల్స్ అప్ లోడ్ చేయాలన్నారు. అలాగే జిఎంసి ఖాళీ స్థలాల్లో వాకింగ్ ట్రాక్‌లు,ాతర ప్రజోపయోగ పనుల నిర్వహణకు ఏడిహెచ్, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పాఠశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనుల పురోగతిపై ఈఈల వారిగా వివరాలు అడిగి తెలుసుకొని, ప్రస్తుతం తరగతులు జరుగుతున్నందున విద్యార్ధులకు ఇబ్బందులు లేకుండా ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలన్నారు. 15వ ఆర్థిక సంఘం ఎన్.క్యాప్ నిధులతో చేపట్టే పనులు నిర్దేశిత గడువు మేరకు జరిగేలా చూడాలన్నారు. ఏఈలు తమ పరిధిలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు రాకుండా పర్యవేక్షణ చేయాలని, సచివాలయాల వారీగా ఎమినిటీ కార్యదర్శులు పైప్‌లైన్ లీకులు, కలుషిత నీటి సరఫరాపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో ఈ.ఈ.లు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, డి.ఈ.ఈ.లు, పాల్గొన్నారు.

చెక్కు అందచేస్తున్న కలెక్టర్, తదితరులు

డ్వాక్రాలకు రూ.52.84 కోట్లు సున్నావడ్డీ

ప్రజాశక్తి-గుంటూరు

వైఎస్ఆర్ సున్నావడ్డీ పథకం ద్వారా సంవత్సర కాలంలో సకాలంలో చెల్లించిన డ్వాక్రా రుణాలకు వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం లబ్దిదారుల ఖాతల్లో జమ చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమలాపురం అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుండి ప్రారంభించిన సిఎం జగన్మోహన్ెడ్డి 2022-23 ఆర్థిక సంవత్సరానికి 4వ విడత సున్నా వడ్డీ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు కలక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ యం. పురుషోత్తం, మార్కెట్ యార్డు ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ , నగర డిప్యూటీ మేయర్ సజీలా, ఏపీ టిడ్కో డైరెక్టర్ కానూరి నాగేశ్వరితో కలసి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో నాల్గవ విడతలో 34,238 స్వయం సహాయక సంఘాలకు చెందిన 3,68,729 మంది సభ్యులకు రూ. 52,84,00,000లు చెక్కును అందించారు. జరిగింది. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పొదుపు గ్రూపులలోని మహిళ లకు ఆర్థికంగా చేయూత అందించడానికి బ్యాంకుల ద్వారా ఋణ సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, మెప్మా పీడీ వెంకట నారాయణ, ఎల్‌డిఎం మహిపాల్‌రెడ్డి, స్వయం సహాయక సంఘాల జిల్లా అధ్యక్షురాలు శారమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేడు రాపోర్టు షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్ లో నూతనంగా నెలకొల్పిన రాపోర్టు షూ స్టోర్‌ను శనివారం ఉదయం 10 గంటలకు నరసరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయులు ప్రారంభిస్తారని సంస్థ డైరెక్టర్ బోడేపూడి తేజ తెలిపారు. శుక్రవారం లక్ష్మీపురం లోని షోరూం లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యం కోసం, సరైన నడక కోసం అందుకు తగిన మోడల్స్‌ను తయారు చేసి ఇవ్వడం తమ సంస్థ ప్రత్యేకత అన్నారు. షోరూమ్‌లో జాతీయ అంతర్జాతీయ బ్రాండెడ్ చప్పల్స్ అన్ని వర్గాల వారికి కావలసిన నాణ్యతతో కూడిన పాదరక్షకులు లభిస్తాయని తెలిపారు. రాపోర్ట్ ఎక్స్ క్లూజివ్ షోరూం విజయవాడ హైదరాబాదులో ఇప్పటికే ఉన్నాయని నూత నంగా గుంటూరులో ప్రారంభిస్తున్నట్టు ఆయన వివరిం చారు. ప్రారం భ కార్యక్రమంలో జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యే మద్దాలిగిరి, పారిశ్రామికవేత్త చుక్కపల్లి రమేష్ పాల్గొంటారని తెలిపారు.

యువగళం పాదయాత్రలో మాజీ మంత్రులు

ప్రజాశక్తి -తెనాలి

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రవేశించిన సందర్భంగా శుక్రవారం మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. పాదయాత్రకు సంఘీభావంగా పాల్గొన్నట్లు వారు తెలిపారు. లోకేష్ పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుందని చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో కన్నుల పండుగగా పాదయాత్ర సాగుతుందన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

మొక్కలు నాటుతున్న మేయర్, ఎమ్మెల్యే తదితరులు

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావి తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతోనే నాభూమి - నాదేశం, నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నామని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్తఫాతో కలిసి ఐపిడి కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక మంది త్యాగధనులు తమ ప్రాణాలను తృణప్రాయంగా దేశం కోసం అర్పించారని,ఈ సందర్భంగా వారి త్యాగ స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పోరేషన్ చైర్మన్ అడపా శేషు, ఈ.ఈ కోటేశ్వరరావు, ఎ.డి.హెచ్ రామారావు, వైసిపి నాయకులు షేక్ నూరి ఫాతిమా పాల్గొన్నారు.

కళ్లం కాలేజీలో ..

ప్రజాశక్తి-గుంటూరు

చౌడవరంలోని కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కాలేజి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల దత్తత గ్రామమైన దాసరిపాలెంలో మేరీ మాటీ-మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ యం.ఉమాశంకర్‌రెడ్డి ప్రారంభించారు. చెట్లు భూగర్భజలాలు పెంచటానికి దోహదం చేస్తాయని, వరదల నుండి నేలకోతను నివారిస్తాయని, పర్యవరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, సివిల్ విభాగాధిపతి డాక్టర్ యం.సతీష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ దోరశిల శ్రీనివాసులు, సహాయకులు గిరిబాబు, ఎ.భరత్‌కుమార్ పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న కాలేజి డైరెక్టర్, తదితరులు

మలినేని కాలేజీలో..

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ాంజినీరింగ్ కాలేజి ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏటుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలోని ఆవరణలో మేరీ మాటీ-మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు అగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాఠశాల హెచ్‌ఎం వాణి, ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి శ్రీలక్ష్మినారాయణ, ఏటుకూరు గ్రామ పెద్దలు ఉగ్గిరాల సీతారామయ్య, మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు, ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ డి.సుబ్బారావు పాల్గొని మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించారు.

మొక్కలు నాటుతున్న మలినేని లక్ష్మయ్య తదితరులు

మంగళగిరి నియోజకవర్గంలో

15 నుండి లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను దిగ్విజయం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పార్టీ శ్రేణులను కోరారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఆయన ఒక ప్రకటనలో యువగళం పాదయాత్రకు సంబంధించిన వివరాలను వివరించారు. లోకేష్ యువగళం పాదయాత్ర మంగళగిరి నియోజకవర్గంలో మూడు రోజుల పాటు ఆగష్టు 15, 16, 17 తేదీలలో జరుగుతుందన్నారు. 15వ తేదీన మధ్యాహ్నం నిడమర్రులో లోకేష్‌కు ఘనస్వాగతం పలుకుతామన్నారు. అక్కడ నుంచి బయలుదేరి మంగళగిరి పట్టణంలోని గౌతమ్ బుద్ధ రోడ్డు మీదుగా డాన్ బాస్కో స్కూల్ వరకు పాదయాత్ర సాగుతుందన్నారు. 16వ తేదీన డాన్ బాస్కో స్కూల్ సెంటర్ వద్ద మధ్యాహ్నం నుంచి "హలో లోకేష్" కార్యక్రమం ఉంటుందన్నారు. 17వ తేదీన డాన్ బాస్కో స్కూల్ సెంటర్ నుండి తాడేపల్లి పట్టణం మీదుగా ఉండవల్లి గ్రామం వరకు పాదయాత్ర సాగుతుందన్నారు. రాత్రికి ఉండవల్లి వద్ద బస ఉంటుందని వివరించారు. మంగళగిరి నియోజకవర్గంలో జరగబోయే యువగళం పాదయాత్రలో పార్టీ శ్రేణులు, యువకులు, మహిళలు, ప్రజలు వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలాని పిలుపునిచ్చారు. లోకేష్ కు ఘనస్వాగతం పలకడానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా నిడమర్రు నుండి ఉండవల్లి వరకు తెలుగుదేశం నాయకులతో పర్యటించి రూట్ మ్యాప్ ఖరారు చేశారు.

గద్దర్ సంస్మరణ సభ

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజాగాయకుడు గద్దర్ సంస్మరణ సభను స్థానిక సిపి ఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. సభకు గిరి జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట నాయక్ అధ్యక్షత వహించారు. నలబై ఏళ్లకు పైగా ప్రజా ఉద్యమాలలో గద్దర్ ఎనలేని సేవ చేశారని, భూస్వామ్య,సామ్రాజ్యవాద దోపిడి నిర్మూలన కోసం దేశంలో ఉన్న కుల వ్యవస్థ ను పెకలింపజేసేందుకు, పేద ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని అర్పించారని ప్రశంసించారు. తన పాటను ఆయుధంగా చేసుకుని ప్రజలను కదిలించిన గొప్ప కళా కారుడు గద్దర్ అని కొనియాడారు.సభలో పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు రెడ్డి పోయిన ప్రసన్న కుమార్ , సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వర ప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు, బిఎస్ పి నాయకులు నేరెళ్ల రాజు, ఎంఐఎం పార్టీ వినుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాజి, సిపిఐ ఎంఎల్ లిబ రేషన్ నాయకులు ఫిరోజ్, మాల మహానాడు నాయకులు పి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట పట్టణ, సబ్ డివిజన్ పరిధిలోని అన్ని సబ్ స్టేషన్‌లలో శనివారం మరమ్మతుల నిర్వహణ నిమిత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు నరసరావుపేట ఎగ్జి క్యూటివ్ కార్యాలయం నుండి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరాకు విద్యుత్ శాఖ అధికారులు చేస్తున్న కృషిలో భాగంగానే మరమ్మతులు చేపడుతున్నామని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. **ఈపూరు:** మండలంలోని ఈపూరు,ఊడిజెర్ల, కొచ్చర్ల,ముప్పాళ్ళ విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో 11 కేవీ,33 కేవీ విద్యుత్ లైన్లు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తు న్నట్లు ఇన్‌ఛార్జి ఏఈ గాంధీ బాబు తెలిపారు.

'జగన్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో చీకట్లు'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జగన్ అనా లోచిత నిర్ణయాలతోనే రాష్ట్రంలో చీకట్లు కమ్మేలా చేశారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమ ర్శించారు. స్థానిక పండరీపురంలోని తన నివాసంలో విలే కరులతో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ కోతలు, ఉద్యోగుల సమ్మె, విద్యుత్ ఛార్జీల భారంపై నియోజకవర్గ ములో. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ రంగం నిర్వీర్యమైందన్నారు. అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు, అన్నదాతలు అవస్థలు పడుతున్నా రని, పంటలు ఎండిపోతున్నాయన్నా రు. రాష్ట్రంలో విద్యుత్ సం క్షోభంపై తక్షణమే స్పందించి ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని పుల్లారావు డిమాండ్ చేశారు.

టిడిపి అండగా ఉంటుంది

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు టిడిపి లీగల్ సెల్ అన్ని విధాలా అండగా ఉం టుందని టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు ఎం.వెంకట చలపతి రావు అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ భవన్‌లో టిడిపి న్యాయ వాదులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా లీగల్ సెల్ నాయకులు ఎ.జయరాం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర విజయవంతం చేసిన కార్యకర్తలకి అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అభివృద్ధిలో ముందంజలో నిలపడమే లక్ష్యం

• డిసెంబరు నాటికి పైపు లైను పనులు, ఏడాది చివరికి బైపాస్ పూర్తి కావాలి • ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముం దంజలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. స్థానిక మున్సి పల్ కార్యాలయం సమావేశ మందిరంలో నియోజకవర్గ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జేసీ శ్యాంప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ తదితరులు హాజ రయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, అధికారుల కృషితోనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ మేరకు అంతా కలిసి పని చేద్దామని అన్నారు. పట్టణ ప్రజలకు అతి త్వరలో అమృత్ పథకం ఫలాలు అందజేస్తా మని చెప్పారు. ఎన్ ఎస్పీ కెనాల్ నుంచి తాగునీటి చెరు వుకు వేస్తున్న పైపులైను పనుల్లో 29 కిలోమీటర్లకు వరకు పెండింగ్ ఉందని, ఆ పనులు మినహా మిగిలిన అన్ని పనులు ఈ నెలాఖరులోగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. 29 కిలోమీటర్ల పైపు లైను పనులను డిసెం బరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత్ పథకం చిలకలూరిపేట ప్రజల చిరకాల స్వప్నమని, మరో ముఖ్యమైన కార్యక్రమం బైపాస్ నిర్మాణ పనులు వేగంగానే జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది చివరికల్లా ఈ పనులు పూర్తవడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉం దని చెప్పారు. బైపాస్ నిర్మాణం పూర్తయితే చిలకలూరిపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్య సమసిపోతుందని, జగనన్న లే అవుట్లలో పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని, పసుమర్రు లే అవుట్‌కు అప్రోచ్ రోడ్డు సమస్యను వెంటనే పరి ష్కరిం చాలని, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పసుమర్రు లే అవుట్‌ను పరిశీలించాలని చెప్పారు. వెంటనే అప్రోచ్ రోడ్డుకు పరిష్కారం కనుగొన్నాలన్నారు. పసుమర్రు లే అవుట్‌లో అక్టోబర్ 2 నాటికి కనీసం రెండు వేల ఇళ్ల కు సంబంధించి గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని చెప్పారు. నియోజకవర్గంలో నాడు- నేడు కింద ఆస్పత్రులు,

పాఠశాలల అభివృద్ధి,జలజీవన్ మిషన్‌లో భాగం గా చేపట్టా ల్సిన పనుల గురించి ప్రస్తావించారు.అంగన్‌వాడీ పాం శాలలు కొత్తగా ఇంకా ఎక్కడ నిర్మించాలనే విషయంతో పాటు నిర్మాణంలో ఉన్న పాఠశాలల వివరాలను అందిం చాలని అన్నారు. బీసీ, కాపు, ఎస్సీ భవన్‌ల శంకుస్థాపన లు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లిఫ్ట్ ఇరిగేషన్ల ఆధునికీకరణకు సంబంధించిన. అంచ నాలను ఉన్న తాధికారులు రూపొందించాలని అన్నారు. కొండవీడుకు కొత్త చరిత్రను సీఎం జగన్ రాస్తున్నారని, రాస్తున్నారన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక గ్రూపులకు అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధిం చాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి, కోనసీమ జిల్లా అమలాపురం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక గ్రూపులకు 4 వ విడత వై.యస్.ఆర్. సున్నా వడ్డీ (మహిళలకు) బ్యాంక్ ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి కలెక్టర్ ఎల్. శివ శంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి లు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి 41,400 స్వయం సహాయక గ్రూపుల లోని 4,14,910 మంది మహిళలకు రూ.58.02 కోట్లను జమ చేసినట్లు చెప్పారు. చిలకలూరిపేట నియోజకవర్గా నికి సంబంధించి 5307 గ్రూపులలోని 53,950 సభ్యులకు రూ 7.60 కోట్లు, అదేవిధంగా గురజాల 5982 గ్రూపులలోని 59, 820 సభ్యులకు రూ.8.67 కోట్లు ,మాచర్ల 6425 గ్రూపులలోని 64250 సభ్యులకు రూ 8.76 కోట్లు , నరసరావుపేట 5036 గ్రూపులలోని 50390 సభ్యులకు రూ 7.33 కోట్లు , పెదకూర పాడు 5930 గ్రూపులలోని 59300 సభ్యులకు రూ.8.22 కోట్లు , సత్తెనపల్లి 5,771గ్రూపులలోని 57,710 సభ్యులకు 8.03 కోట్లు, వినుకొం 6,949 గ్రూపులలోని 69,490 సభ్యులకు రూ.9.41 కోట్లను జమ చేసినట్లు కలెక్టర్ వివరించారు.

తెలుగు భాషా అభ్యున్నతికి కృషి చేయాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జిల్లాలో తెలుగు భాషా అభ్యున్నతికి, సంస్కృతీ సం ప్రదాయాలు వెల్లివిరిసేలా అధికార భాషా సంఘం కృషి చేయా లని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇటీవల అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యునిగా నియమితు లైన డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాస రెడ్డితో కలిసి శుక్రవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు. తెలుగు భాష అభ్యున్నతికి, సంస్కృతీ సంప్రదాయాలు కొన సాగింపు గా జిల్లాలో పలు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్‌కు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా కత్తి వెంక టేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 29 న గిడుగు రామ్మూర్తి జయంతి పుర స్కరించుకుని తెలుగు

భాషా దినోత్సవం జరుపుకుంటున్నా మన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా తెలుగు భాషకు విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి గిడుగు పురస్కారాలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ పురస్కారాలు సందర్భంగా తెలుగు భాష అభ్యున్నతికి కృషి చేసిన రచయితలకు, ఎంపికైన సాహితీ వేత్తలకు నగదు బహుమతి అందజేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కె. వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఈ నెలలో జిల్లా పరి ధిలో జరగనున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ బుధవారం పరిశీలిం చారు. నరసరవుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డులో గల జిల్లా క్రీడా ప్రాం గణంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం యస్.యస్.ఎన్ కళాశాలలోని బాలుర వసతి గృహంలో జరుగుతున్న ఏర్పా ట్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ కోసం వస్తున్న అభ్యర్థులకు వసతుల కల్పనలో ఇక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అప్రకటి విద్యుత్‌కోతలతో ప్రజల ఇబ్బందులు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలో అపక్రటిత విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. వేళాపాళా లేకుండా విద్యుత్ కోతలు విధించడం సాయంత్రం 7గంటల నుండి రాత్రి 12గంటల వరకు విద్యుత్ కోతలు విధిస్తున్నారు.దీంతో పసిపిల్లలు ఉక్కపోతతో,దోమల బెడదతో అల్లాడుతున్నారు.విద్యుత్ ఎప్పుడు వస్తుంది అనీ గ్రామాల్లో ప్రజలు మండల విద్యుత్ శాఖ అధికారులను అడిగితే ఎప్పుడూ వస్తుందో వారికే తెలియని పరిస్థితి మండలంలో నెలకొంది. విద్యుత్ కోతలు లేకుండా చూడా లనీ విద్యుత్ శాఖ అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 90/2022

జగ్రిపోతుల సురేష్ ...వాది

మరియు

ఏసుపోగు శేషయ్య వగైరాలు ...ప్రతివాదులు

5వ ప్రతివాది:
ఏసుపోగు స్వామి, S/o. ఇసాక్,
వయస్సు 52 సంIIరాలు, R/o. H.No.5-65,
1st Lane, క్రిష్టియన్ పేట, పిడుగురాళ్ల పట్టణం,
పల్నాడు జిల్లా.

ప్రకటన

ఈ దావాలో 5వ ప్రతివాదికి ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపినప్పటికీన్నీ మీరు వాటిని దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందు వలన మీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తము ఈ దావాను తేది.25-08-2023నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదీన ఉదయం గం.10-30నిIIలకు పై కోర్టువారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని హాజరై పై దావాలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని యెడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో//

Madasu Venkateswara Rao, MA LLB.,
Advocate,
Piduguralla-522413,
Cell:9908464246

టెన్త్‌క్లాస్ సర్టిఫికెట్ పోయినది

గుంటూరు జిల్లా, పెదనందిపాడు మండలం, రావిపాడు గ్రామ నివాసి ప్రస్తుతము గుంటూరు నివాసి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి కి చెందిన ఎస్.ఎస్.సి సర్టిఫికెట్ మార్చి 1985. ఎస్.ఎస్.సి బుక్ నెం.563229 సర్టిఫికెట్ జిరాక్స్ తీయించటానికి రావిపాడు నుండి పెదనందిపాడు వెళుచుండగా పోయినది. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలుపగలరు.

సెల్: 9949525057, 9948058147

In the court of the Hon'ble IV Addl.Senior Civil Judge: Guntur
O.S .No: 176/2022

Between:
Sakhamuri Krishna Chaitanya ... Plaintiff
And
Chereddy Nagamani and Others ...Defendants

To,
D-3/ R-3: Chereddy Ravindra,
S/o.late Chereddy Ram Babu,
R/o R V R & J C College Road,
Chowdavaram, Prathipadu Mandal,
Guntur.

పై నెంబరు దావాలో 3 ప్రతివాది మరియు సదరు దావాలోని ఐ.ఎ.నెం: 304/2023 లో **R-3** అయిన మీకు నోటీసు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:28-08-2023కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణ లు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:28-08-2023

యన్.హెచ్.ఆర్.కె.గుప్తా,
యస్.వెంకటేశ్వర్లు,
వాది తరపు న్యాయవాదులు,
గుంటూరు.

లింకు డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ అయిన యర్రంశెట్టి స్వప్న భర్త. కామినేని జనార్ధన్, కొప్పురావూరు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా వారి నుండి సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా ది. 07-07-2022 సంII తేదీన నా క్లయింట్ అయిన యర్రంశెట్టి స్వప్న గారు, కొండూరి రమణారెడ్డి గారి కుమారుడు కొండూరి ప్రభాకర్‌రెడ్డి గారి వలన క్రయం పొంది శ్రీ పెదకాకాని సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం.3468/2022రుగా రిజిష్టరు చేయించుకున్న క్రయ దస్తావేజురీతో సంక్రమించినట్టు కొప్పురావూరు గ్రామ డి.నెం.23/బి, 23/ఎ ర్లు లో చ.గ.425.33ల స్థలము అయివున్నది. సదరు ఆస్తికి సంబంధించిన కాగితాలు తాడికొండ రిజిస్ట్రారు వారి ఆఫీసు వద్దకి జిరాక్స్ తీసుకురావడానికి వెళ్ళగా కంతేరు నుండి తాడికొండ మార్గమధ్యలో ది.25-07-2023సంII తేదీన పోయినది. సదరు లింకు డాక్యుమెంట్ నెం.6725/2013రు గల ఒరిజినల్ దస్తావేజు పోయినది. సదరు లింకు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని నా క్లయింట్‌కు గాని తెలియపరచగలరు.

ఇట్లు
దాసరి అరుణ్ కుమార్,
అడ్వకేట్, గుంటూరు,
సెల్ నెం.9985760922,
నా క్లయింట్ సెల్ నెంబర్,
9848759166.

కొండవీటి వాగు సమస్యపై వినతి

ప్రజాశక్తి-మంగళగిరి

కొండవీటి వాగు ముంపు నివారణకు తగు చర్యలు తీసుకోవడంతో పాటు తూటుకాడ, గుర్రపుడెక్క యుద్ధప్రాతిపదికన తొలగించాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఆ మేరకు స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. 20 గ్రామాలకు సంబంధించి సుమారు 20 వేల ఎకరాల పంట మునిగిపోయి రైతులు నష్టపోతున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉండవల్లి లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ కింద సాగయ్యే భూమిలో నేటికీ నాట్లు పడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పంపు సెట్లు, పాడైపోయిన ఇంజన్లు బాగు చేయాలని కోరారు. ఉండవల్లిలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్‌లోకి అపార్టుమెంట్ల నుంచి వచ్చే మురుగు కలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఆ ప్రాంత పంట పొలాలకు నష్టం కలగకుండా చూడాలని, చిర్రావూరులో పశువుల డాక్టర్‌ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, కొండవీటి వాగు ముంపు నివారణ కోకన్వీనర్ కె.ఈశ్వరరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు.

కమ్యూనిటీ హాల్ నిర్మించండి

నిడమర్రులోని ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, ఏపి ప్రాథమిక పాఠశాలలో మెరక తోలాలని, కర్మకాండలకు షెడ్ నిర్మాణం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. మంగళగిరిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిశారు. ఎమ్మెల్యే స్పందించి డి ఇతో మాట్లాడి వెంటనే హాల్, షెడ్ నిర్మాణాలకు అంచనాలు తయారు చేస్తానని చెప్పారు. అర్జీ అందజేసిన వారిలో సిఐటియు నాయకులు ఎం.రవి, ఎం.భాగ్యరాజ్, స్థానిక పెద్దలు కె.నాగేశ్వరరావు, కె.వీరయ్య, కె.కళ్యాణ్, కె.అశోక్ ఉన్నారు.

ఎమ్మెల్యే ఆర్కేకి వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

మురుగు నివారణకు చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని విఆర్ అపార్టుమెంట్ వద్ద డ్రెయినేజీ వాటర్‌తో పాటు వర్షం నీరు రోడ్డుపై చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారిన నేపథ్యంలో స్థానిక అపార్టుమెంట్ వాసులు ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. దీనిపై స్పందించిన వారు మురుగు సమస్య పరిష్కారానికి త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీనిచ్చారు. ఇందుకు కావాల్సిన అంచనాలను తయారు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన వైసిపి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాల సోమిరెడ్డికి అపార్టుమెంట్ వాసులు అభినందనలు తెలిపారు.

డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న అపార్టుమెంట్ వాసులు

హై లెవెల్ ఛానల్‌కు సాగునీరు విడుదల చేయండి

జలవనరుల శాఖ సీనియర్ అసిస్టెంట్ కు అర్జీ ఇస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండల పరిధిలోని హై లెవెల్ ఛానల్ కింద ఉన్న పొలాలకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జల వనరుల శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగమణికి అర్జీ ఇచ్చారు. మండలంలోని పెనుమూలి కంఠం రాజు కొండూరు చిలువూరు గ్రామం పరిధిలోని పొలాలలో ఎద పద్ధతిన విత్తనాలు పెట్టినప్పటికీ మొలకెత్తడం లేదని మొలకలు వచ్చిన ఎండిపోతున్నాయని వెంటనే సాగునీరు విడుదల చేయాలని అర్జీలో పేర్కొన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి వై.బ్రహ్మేశ్వరరావు, మండల అధ్యక్షులు బి.అమ్మిరెడ్డి ఉన్నారు.

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయండి

ప్రజాశక్తి-దుగ్గిరాల

ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ (సిఐటియు)మంగళగిరి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు వేముల దుర్గారావు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జగన్ అధికారంలోకి వస్తే తెలంగాణ అంగన్వాడీల కన్నా అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారని, ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. అంగన్వాడీలకు అదనపు బాధ్యతలు అప్పగించారని, వారిపై వేధింపులు పెరిగాయని అన్నారు. అంగన్వాడీ సెంటర్లకు సకాలంలో అద్దెలు చెల్లించడం లేదన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లేకుంటే పోరాటాలు ఉద్ధృతం చేస్తామన్నారు. సిఐటియు మండల నాయకులు జట్టి బాలరాజు మాట్లా డుతూ అంగన్వాడీలు హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరా డాలన్నారు .అనంతరం అంగన్వాడి మండల యూనియన్ను ఏర్పాటు చేశారు అధ్యక్షులుగా నాగమణి ప్రధాన కార్య దర్శిగా జయలతోపాటు తొమ్మిది మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో వై.బ్రహ్మేశ్వర పాల్గొన్నారు.

అంగన్వాడీ మండల కమిటీతో సిఐటియు నాయకులు

వడ్డేశ్వరంలో వృత్తిదారులకు ఆర్థిక సహాయం చేస్తున్న కాట్రగడ్డ మధుసూదనరావు తదితరులు.

చిరు వ్యాపారులు, వృత్తిదారులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో శుక్రవారం తెలుగుదేశం సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు మూడు లక్షల రూపాయల విలువ చేసే, తోపుడు బండ్లు, బడ్డీ కొట్లు, బార్బర్ కుర్చీ, బియ్యం పంపిణీ, నగదు రూపంలో ఆర్థిక సాయంను తెలుగుదేశం నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. మధుసూదనరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు టిడిపి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, టిడిపి మండల కార్యదర్శి కొల్లి శేషు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రహ్మణ్యం, తెలుగు యువత నాయకులు ఎస్ కే నాగూర్ వలి, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు బి కష్ణ వందన, కొడవటి వాణి, వడ్డేశ్వరం అబ్రహం, వడ్డేశ్వరం రాజారావు , కొడవటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన సిగ్గుచేటు

ప్రజాశక్తి-తాడేపల్లి

మణిపూర్‌లో ఆదివాసీలపై జరిగిన దాడి ఘటన సిగ్గుచేటని జామియా మసీద్ ప్రెసిడెంట్ సలీం బాష ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నులకపేటలోని ముస్లిం సంఘాలు, ఆటో యూనియన్, పికెఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. పికెఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి మాట్లాడుతూ మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయడం ఏం నాగరికతని ప్రశ్నించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి జరిగిన ఘటనకు బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికీ మణిపూర్ మండలు చల్లార్చడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. బాధితులకు న్యాయం చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాడేపల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పోతురాజు, చాంద్‌బాష, ఇర్ఫాన్, జిలానీ, ఇమ్రాన్, సైదులు, శ్రీనివాసరావు, మసీద్ పెద్దలు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

'విద్యా జ్యోతి'ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని రెండో గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సహకార ఉన్నత విద్యా పథకం బ్రోచర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పిటిసి సభ్యులు కందుల సిద్దయ్య మాట్లాడుతూ ఉన్నత చదువులు అభ్యసించాలంటే పేద , మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారంతో ఆగిపోకూడదనే ఉద్దేశంతో జగనన్న సహకార పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. విద్యకు సంబంధించి విదేశాల్లో బిటెక్, ఎంటెక్, బిఅర్క్, ఎంఅర్క్ ఎంబిబిఎస్, ఎంఎస్,ఎండి, బి డి ఎస్ ఎం డి, తదితర కోర్స్‌లలో చదువుకునే పేద విద్యార్థులకు, గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ తెనాలి ద్వారా రుణాలు గరిష్టంగా 40 లక్షల రుణ పరిమితి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకంపై అవగాహన కోసం గ్రామంలో వాలంటీర్లు,సచివాలయ సిబ్బందితో కరపత్రాలు పంపిణీ చేశారు. జడ్పిటిసి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ కొండపోగు సామ్రాజ్యం మాట్లాడుతూ పిల్లవాడు చదువు ఆగిపోకుండా ముందుకెళ్లే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి బి.రమేష్,వెల్ఫేర్ కార్యదర్శి దివ్య పాల్గొన్నారు.



'విద్యా జ్యోతి' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పిటిసి సిద్దయ్య

ముమ్మరంగా రోడ్డు విస్తరణ పనులు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని జీబీసీ రోడ్డు విస్తరణ పనులను అధికారులు శుక్రవారం చేపట్టారు. పొన్నూరు ఎమ్మెల్యే వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి కిలారి వెంకట రోశయ్య కృషితో జరుగుతున్న ఈ రోడ్డు విస్తరణ పనులు మున్సిపల్ డిఇ శ్రీనివాస్ పర్యవేక్షణలో విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. కోర్టు వివాదాలు, భవన యజమానులు, వ్యాపారులతో ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో రోడ్డు విస్తరణ పనులకు లైన్ క్లియర్ అయినట్లు అధికారులు తెలిపారు.

'రోడ్డు విస్తరణ పనులు చేసే విధానం ఇదేనా?'

పొన్నూరు పట్టణ అభివద్ధికై చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు సరైన పద్ధతిలో సాగటం లేదని మాజీ ఎమ్మెల్యే సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రోడ్డు విస్తరణ పనుల్లో నష్టపోయే భవన యజమానులకు న్యాయం చేసిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తానని మాట ఇచ్చి, అవేవీ నెరవేర్చకుండానే రాత్రికి రాత్రే భవనాలను తొలగించడం ఏంటని ప్రశ్నించారు.రోడ్డు విస్తరణ పనులు హడావుడిగా మొదలుపెట్టడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు.

టిఎన్‌టియుసి అధికార ప్రతినిధిగా మురళి

ప్రజాశక్తి-తాడేపల్లి

టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉండవల్లికి చెందిన అద్దంకి మురళీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి అప్పగించిన టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్యలకు ఓ ప్రకటనలో కృజ్ఞతలు తెలిపారు.

కుంచనపల్లిలో తోపుడుబండ్లు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన చిరు వ్యాపారులు తాడిశెట్టి శివమ్మ, బులిపాటి లక్ష్మీలకు శుక్రవారం వైసిపి నాయకులు తోపుడుబండ్లను అందజేశారు. అద్దె బండ్లపై చిరు వ్యాపారం చేసుకునే తమకు తోపుడు బండ్లు అందించడంపై లబ్ధిదారులు, వైసిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి కుంచనపల్లి గ్రామ నాయకులు మిరియాల రాంబాబు, అమరా నాగయ్య, కమిశెట్టి శివనాగేశ్వరరావు, కూరపాటి సాంబిరెడ్డి పాల్గొన్నారు.

అక్రమ కట్టడం నిలిపివేతకు నోటీసులు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి సెంటర్ రామకృష్ణ థియేటర్ సమీపంలో అసైన్డ్ భూమిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని ప్రభుత్వ అధికారులు శుక్రవారం అడ్డుకున్నారు. అక్రమ నిర్మాణదారునికి నోటీసులు జారీ చేశారు. నిర్మించిన కట్టడాన్ని తొలగించాలని, లేకపోతే తామే కూల్చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలు, కట్టడాలు సహించేది లేదని డిప్యూటీ కమిషనర్ బి.శివారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

డీఎస్సీ 1998 అభ్యర్థులందరికీ ఉద్యోగాలివ్వాలని

విజయవాడలో మూడ్రోజుల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు : డిఎస్సీ-1998 క్వాలిఫైడ్ అభ్యర్థుల సమస్యలపై విజయవాడలో ఈనెల 16, 17, 18 తేదీల్లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని డిఎస్సీ -1998 పోరాట సాధన కమిటీ నాయకులు డాక్టర్ సుహాసిని, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.కృష్ణకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. 1998 డిఎస్సీ క్వాలిఫై అయిన అభ్యర్థులు అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని, రోస్టర్ విధానం పాటించాలని కోరుతూ ధర్నా చేపడుతున్నామని, వివిధ ప్రజా సంఘాలు ఈ ధర్నాకు మద్దతు పలికాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే క్వాలిఫై అయిన అభ్యర్థులందరికీ ఉద్యోగాలుాస్తామని హామీనిచ్చి , అధికారంలోకి వచ్చాక మూడేళ్ల తర్వాత 6754 మందికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి, 5887 మందికే ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారన్నారు. చివరకు 4534 పోస్టులకు ఆమోదముద్ర వేసి, 4072 మందికే పోస్టులు ఇచ్చారన్నారు. దీని వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి, మహిళలు, వికలాంగ అభ్యర్థులు 2682 మంది మిగిలిపోయారన్నారు. వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని మూడురోజులపాటు జరిగే ధర్నాలో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.

పి.శ్రీనివాసరావుకు పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పరిశోధన చేసి గ్రంథం సమర్పించిన పి. శ్రీనివాసరావుకు పిహెచ్‌డి ప్రదానం చేశామని రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి కిరణ్మయి శుక్రవారం తెలిపారు. రీసెర్చ్ డైరెక్టర్‌గా డాక్టర్ చింతపల్లి సత్యన్నారాయణ వ్యవహరించారు. ప్రజాకవి సుంకర సత్యన్నారాయణ జీవితం - సాహిత్యోద్యమం అనే అంశంపై శ్రీనివాసరావు పరిశోధన చేశారు. శ్రీనివాసరావు ప్రస్తుతం మాచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు గా పనిచేస్తున్నారు. పిహెచ్‌డి సాధించిన శ్రీనివాసరావుకు పలువురు అభినందనలు తెలిపారు.

ఉండవల్లి వాసి ప్రశాంతికి పిహెడ్‌డి

ప్రజాశక్తి-తాడేపల్లి : ఉండవల్లి గ్రామానికి చెందిన ఇళ్ల ప్రశాంతికి ఆచార్యా నాగార్జున విశ్వవిద్యాలయం పిహెచ్‌డి ప్రకటించింది. సోషయాలజీ, సోషల్ వర్క్ డిపార్టుమెంట్‌లో పరిశోధనా పత్రం సమర్పించినందుకు రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కిరణ్మయి ప్రశాంతికి పిహెచ్‌డి అందజేశారు. సోషయాలజీ డిపార్టుమెంట్ హెడ్ ప్రొఫెసర్ వంకాయలపాటి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఆమె విజయవాడ నగరంలో 'ప్రాబ్లమ్స్ ఆఫ్ ఉమెన్ స్లమ్ డ్వెల్లర్స్ ఇన్ విజయవాడ మెట్రోపొలిటీన్ ఏరియా 'ఏ సోషియాలిజికల్ పెర్సపెక్టీవ్' అనే అంశంపై చేసిన పరిశోధనకు హిహెచ్‌డి ప్రకటించినట్లు కిరణ్మయి తెలిపారు. ప్రశాంతి 2007 సంవత్సరంలో ఉండవల్లిలోని విశ్వశాంతి కాన్వెంట్‌లో పదో తరగతి చదివారు. 2007-09 మంగళగిరిలోని సత్యం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, 2009-12 విజయవాడ లయోలా కళాశాలలో డిగ్రీ, ఎంఎ సోషయాలజీ, ఎంఎ సైకాలజీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, గ్రామస్తులు ప్రశాంతికి అభినందనలు తెలిపారు.

కిట్స్‌లో ఇంటర్నేషనల్ యూత్ డే

ప్రజాశక్తి-గుంటూరు : కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో శుక్రవారం ఇంటర్నేషనల్ యూత్‌డే సందర్భంగా 11వ తేదీన కాలేజిలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ యద్దన పూడి ఆరుద్ర, స్టేట్‌లెవల్ యూవత్ సర్వీసెస్ మేనేజర్ రాధిక విచ్చేశారు. ఆరుద్ర మాట్లాడు తూ వ్యాల్యూ ఎడ్యుకేషన్, ఇంపార్టెన్స్ ఆఫ్ టైం, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ వంటి అంశాలతోపాటు ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో అవసరమైన నైపుణ్యాలను పెంచుకొని భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కాలేజి చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చంద్రారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆరుద్ర

విద్యార్థుల ప్రదర్శనను తిలకిస్తున్న సందర్శకులు

చారిత్రక కట్టడ నమూనాల ప్రదర్శన

ప్రజాశక్తి-తెనాలి

స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మనదేశంలోని చారిత్రక కట్టడాల నమూనాలను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు. హైదరాబాదులోని చార్మినార్, ఆగ్రాలోని తాజ్ మహల్, ఢిల్లీలోని ఎర్రకోట వంటి కట్టడాల నమూనాలను థర్మకోల్ షీట్లతో వహాబ్ రోడ్ లోని మదీనా మసీదులో ఉర్దూ, అరబ్బీ నేర్చుకుంటున్న విద్యార్థులు తయారుచేసి మసీదు వద్ద ప్రదర్శించారు. ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. చిన్నారుల సజనాత్మకతను పలువురు అభినందించారు. ప్రాచీన కట్టడాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రదర్శన నిర్వహించినట్లు మదీనా మసీదు ఇమామ్ ముఫ్తి ఉస్మాన్ ఖాన్ , ముతవల్లి షేక్ యాకూబ్, మహమ్మద్ సలీం చెప్పారు.

జీవో 21 రద్దుకు అక్టోబర్‌లో చలో రాజ్‌భవన్

ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శివాజి

మాట్లాడుతున్న నన్నపనేని శివాజి

ప్రజాశక్తి-గుంటూరు

రవాణా కార్మికుల మెడపై కత్తిలా ఉన్న జీవో నెంబర్ 21 రద్దు చేయాలని అక్టోబర్ 6న చలో రాజ్ భవన్ కార్యక్రమంలో రవాణా కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టిడబ్ల్యుయఫ్) రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. శివాజీ మాట్లాడుతూ కేంద్రం చేసిన మోటారు వాహన చట్ట సవరణ ప్రతిపాదనలపై దేశ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత రావటంతో వాటిని ాప్పుడు రాష్ట్రాల పరిధిలోకి తెచ్చి, అమలు చేయించటానికి ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. డ్రైవర్లకు తీవ్ర నష్టం చేసే ఈప్రతిపాదనలను ఏ రాష్ట్రంలో అమలు చేయకపోయినా ఏపీ ప్రభుత్వం మాత్రం ముందుగా అమలోకి తేవటానికి జిఒ 21 తెచ్చిందని విమర్శించారు. ఈ జిఒ ద్వారా డ్రైవర్లు, రవాణా కార్మికులపై భారాలు మోపే విధంగా, చిన్న చిన్న కారణాలకూ డ్రైవర్లుకు పెద్ద స్థాయిలో శిక్ష విధించే విధంగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. డ్రైవర్లకు వాహనమిత్ర ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ అంతకు ఎక్కువగా డ్రైవర్ల నుండి దోచుకోవటానికి ప్రభుత్వం ఈ జిఒ విడుదల చేసిందని మండి పడ్డారు. రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా విస్తత ప్రచారం చేయడంతో పాటు, అక్టోబర్ 6వ తేదీన చలో రాజ్ భవన్‌లో డ్రైవర్లు రవాణా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు...ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, నాయకులు కె.శ్రీనివాసరావు, నరేంద్ర,పి.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజి స్నాతకోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థికి డిగ్రీ పట్టా అందచేస్తున్న అతిథులు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజి స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏఎన్‌యు రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద మూర్తి, జిల్లా డిప్యూటీ కలెక్టర్ ఆదిమూలపు సాయిశ్రీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ ప్రారంభ ఉపన్యాసం చేసి, కాలేజి సాధించిన విజయాలు, ఉన్నతిని వివిధ రంగాల్లో విద్యార్థులు సాధించిన విజయాల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులకు పలు రకాల ఎండోమెంట్ స్కాలర్‌షిప్‌లు ప్రోత్సాహకాలుగా అందిస్తున్నామని తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ సాయిశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు వారి లక్ష్యాన్ని సరైన సమయంలో సరైన నిర్ణయంతో నిర్దేశించుకోవాలని చెప్పారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రణాళిక అవసరం అన్నారు. ఏఎన్‌యు రిజిస్ట్రార్ వరప్రసాద మూర్తి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ తర్వాత మీరు నిర్దేశించుకున్న లక్ష్యం ఉన్నమైనదిగా ఉండాలని, అలాగే ఆ లక్ష్యాన్ని జీవితంలో ఎంతో ఓర్పుతో పట్టుదలతో చేరుకోవాలని చెప్పారు. ఈ స్నాతకోత్సవంలో 2022-23 విద్యా సంవత్సరంలో బి.ఫార్మసీ, ఫార్మా డి పూర్తి చేసిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా డిగ్రీ పట్టాలు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, అదనపు కార్యదర్శి చుక్కపల్లి రమేష్, కళాశాల కార్యవర్గ సభ్యులు వి.కుప్పుస్వామి, డాక్టర్ పరుచూరి గోపీచంద్, కార్యదర్శి డాక్టర్ సిఎన్.శ్రీనివాస్, కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

వివిఐటిలో స్పర్ధ 2కె-23 సాంకేతిక సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

పాల్గొన్న సాంకేతిక విద్య కమిషనర్ నాగరాణి, కళాశాల చైర్మన్ విద్యాసాగర్

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో గురువారం స్పర్ధ 2కె 23 సాంకేతిక సదస్సు ప్రారంభమైంది. అసోసియేషన్ ఫర్ కంప్యూటింగ్ మిషనరీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే సదస్సులో సాంకేతిక విద్య కమిషనర్ సి నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సదస్సులో తొలుత ఆమె ఏసిఎమ్ క్రానికల్ 2022 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతిక విద్యకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. కంప్యూటర్ సైన్స్ తో పాటు అన్ని విభాగాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నూతన సాంకేతిక విధానాలైన సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ లో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు కూడా సాంకేతిక రంగంలో ముందుండటం మంచి పరిణామమన్నారు. కళాశాలలోని గూగుల్ సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబులను అమె పరిశీలించారు. కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ సాంకేతిక విద్య శాఖ కమిషనర్ నాగరాణి జీవిత విశేషాల నుంచి విద్యార్థులు స్ఫూర్తినొందాలన్నారు. సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా 210 గ్రూపులు, 1470 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. రెండు రోజులపాటు జరిగే సదస్సులో కోడ్ హజల్, టెక్ ట్రెగ్, బగ్ క్రష్, పజిల్ ప్యారడాక్స్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. సాంకేతిక నైపుణ్యాల పెంపుదల, సామాజిక మాధ్యమాల వినియోగం వంటి అంశాలపై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అధ్యాపకులు సదస్సులో అవగాహన కల్పిస్తారన్నారు. సదస్సులో ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, డీన్ ఆఫ్ అకాడమిక్ డాక్టర్ కె గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్ కుమారస్వామి, సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ వి రామచంద్రన్, ఐటీ విభాగాధిపతి డాక్టర్ ఎ కళావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుత్ రక్షణ ప్రమాణాలు తప్పక పాటించాలి

విజ్ఞాన్ వర్సిటీ సదస్సులో ఏపీ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టరేట్, సీఈఐజీ విజయలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

వినియోగదారులందరూ విద్యుత్ రక్షణ ప్రమాణాలు తప్పక పాటించాలని ఏపీ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరక్టరేట్, సీఈఐజీ జీ.విజయలక్ష్మి అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ ఈఈఈ డిపార్ట్‌మెంట్ విభాగంలోని ఎలక్ట్రికల్ మెయింటినెన్స్ ఆధ్వర్యంలో 'ఎలక్ట్రికల్ సేఫ్టీ' అనే అంశంపై శుక్రవారం ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రయాణించే వాహనాలపై ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు జారిపడినా, వాటికి మనం ప్రయాణించే వాహనం తగిలినట్లయితే వాహనంలో నుంచి బయటపడేందుకు హోపింగ్ (గెంతడంగానీ, దూకటం) విధానాన్ని అనుసరించాలన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు మోటారు స్టార్టర్లు స్విచ్చులు ఉన్న ఇనుప బోర్డులను విధిగా ఎర్తింగ్ చేయాలని పేర్కొన్నారు. మోటార్లు తిరగని ఎడల విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతు కోసం రైతులు ఎక్కకూడదని చెప్పారు. పొలాల్లో తెగిపడిన, జారిపడి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లకు దూరంగా ఉండి సంబంధిత విద్యుత్ సిబ్బందికి గానీ, గ్రామ సచివాలయాల్లో ఉన్న ఎనర్జీ సహాయకులకుగానీ ఫిర్యాదు చేయాలన్నారు. ఇంట్లోగానీ, వాణిజ్య సంస్థల్లోగానీ లూజ్ ఎర్త్ కనెక్షన్లు, లూజ్ వైరింగ్ లేకుండా పర్మినెంటుగా ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇండస్ట్రీ పరిసరాలలో తాత్కాలిక వైరింగ్ కాకుండా శాశ్వతమైన పీవీసీ పైపుల ద్వారా ఏర్పాటు చేయించే బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరక్టరేట్, టెక్నికల్, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ వీ.జయబాబు, ఏపీ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరక్టరేట్ గుంటూరు డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ పీ.బాలక్రిష్ణ, డీన్లు, విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.